Regd. No. M 1111

సంపుటం 46 సంచిక 179

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 26-9-1959

THE ANDHRA PATRIKA - MADRAS

6 పుటలు 7 నయాపైసలు

చందా వివరములు

సచిత్ర వారపత్రిక (ప్రతి బుధవారం వెలువడును)	రు. న. పై.	భారతి (మాసపత్రిక)	రు. న. పై.
సంవత్సర చందా	13 00	సంవత్సరి చందా	12 00
6 మాసముల చందా	6 50	6 మాసముల చందా	6 00
విడి ప్రతి	0 25	విడి ప్రతి	1 00

చందా ముందుగానే కట్టవలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రికలో ప్రతి ఆదివారము ప్రచురించుచున్న మహాభారతము తప్పక చదవండి!

సింహళ ప్రధానిపై రివాల్వర్ కాల్పులు: ప్రమాద స్థితి

ఆస్పత్రిలో శస్త్రచికిత్స: బౌద్ధభిక్షువు వేషంలో వచ్చిన ఒక కిరాతుని దుశ్చర్య

తక్షణమే నిందితుని పట్టివేత: శ్రీలంక అంతటా అశాంతర స్థితి

ప్రశాంతంగా ఉండమని ప్రజలకు బండారనాయకే హితవు

కొలంబో, సెప్టెంబరు 25: సింహళ ప్రధానమంత్రి శ్రీ సోలమన్ బండార్ నాయకేపై నేటి ఉదయం హత్యాప్రయత్నం జరిగింది. బౌద్ధభిక్షువు వేషంలోవున్న ఒక వ్యక్తి రివాల్వర్ వారిపై పేల్చాడు. రివాల్వర్ గుండ్లు బండార్‌నాయకే పొత్తికడుపుకు తగిలాయి. వెంటనే ఆయనను శస్త్రచికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. రివాల్వర్‌గుండు ఒకటి కాలేయానికి (లివర్) తగిలింది.

అప్పుడు అక్కడ వున్నవారు ఈ దురాగతం జరిపిన వానిపైబడి మర్దిస్తూ వుండగా, పోలీసులు వచ్చి అతనిని తమ అధీనంలోకి తీసుకొన్నారు. ఈపెనుగులాటలోఇంకొకరికి కత్తిపోటు తగిలింది.

ఈ దారుణ సంఘటన బండార్‌నాయకే సొంత బంగాళా వరండాలో పదిగంటలకు కొంచెం ముందు జరిగినది.

పదకొండుగంటలకు బండార్‌నాయకే శస్త్రచికిత్స బల్లమీద పడుకొనే ప్రజలకు శాంతంగా, ధైర్యంగా వుండవలసిందని ఒక విజ్ఞప్తి చేశారు. రివాల్వర్ పేల్చిన వ్యక్తిని పగతో ఏమీ చేయవద్దని, దయచూపవలసిందనీ కోరారు.

అశాంతర స్థితి

పన్నెండుగంటలకు గవర్నర్ జనరల్ జేలో 'అవసర పరిస్థితి' ఏర్పడినట్లు ప్రకటించారు.

ప్రధాని తన విజ్ఞప్తిని చెప్పటం పూర్తికాకపోవ గంటకే అవసరపరిస్థితి అమలుకు వచ్చింది. ఒంటిగంట ఇరవై నిమిషాలకు శస్త్రచికిత్స ఇంకా జరుగుతూనే వుంది. ప్రధాని పరిస్థితి ఆందోళనగా కనిపిస్తున్నదని ఉన్నతి పాయికి చెందినవారు ఒకరు అన్నారు. ఆయనకు బాలుగుళ్ళు తగిలినవనీ, పొట్ట కాలేయం (లివర్)లోనికి దూసుకుపోయిందనీ ఆయన అన్నారు.

అభివాదం చేస్తుండగా హత్యా ప్రయత్నం

ప్రధానిని మాడటానికి విజ్ఞప్తులు చేసుకోవటానికి రోజూ ప్రొద్దున్న పూట వాలాసుంది వారి బంగళాకు వస్తూండటం రివాజు. తమ నిత్య కృత్యాలు తీర్చుకొన్నతర్వాత ప్రధాని బంగాళాలో ఇట్లా వచ్చేవారిని కలుసుకొంటారు.

ఈరోజు వుదయంకూడా అట్లానే ప్రధాని వరండాలోకివచ్చి అక్కడ వున్న బౌద్ధభిక్షువులకు అభివాదం చేశారు. బౌద్ధ భిక్షువులాగా పసుపు వస్త్రపు బట్టలు కట్టుకొనివచ్చిన ఈవ్యక్తికికూడా సతీమ స్తులై అభివాదం చేశారు. ద్వారానికి దగ్గరగా నిలబడివున్న ఈవ్యక్తి అదేసమయంలో పే రివాల్వర్ పైకిలాగి పేల్చాడు.

ప్రధాని విస్తుపోయి, తిరుగుమే లోపల్ పడిపోయారు. ఆ వ్యక్తి వెంటబడి మళ్ళీ పేల్చాడు. రెండు గుండ్లు ప్రధాని కడుపులోపలుండగా పేలాయి. మీగతా రెండు ఆటూ యిటూపోయి తలుపులకూ కుర్చీలకూ తగిలాయి. మొత్తం 6 గుండ్లు పేలాయి.

మీగతా వాళ్లు వామాంచి వెంబడించి పైబడి, ఆ వ్యక్తి పేల్చిన వానిని పట్టుకొన్నారు. లోపలికి లాక్కు వచ్చి బాగా కుట్టారు. ఆ గడబిడ, హడావుడిలో ఒకరికి కత్తిపోటు తగిలింది. అతి వివరాలు ఇంకా తెలియలేదు.

ప్రధాని కరీరంనుంచి రక్తం ధారలు కట్టింది. వెంటనే ఆయనను ఆస్పత్రికి తీసుకువెళ్ళారు.

పోలీసులు బంగళా చుట్టూ కాపలా పెట్టి లోపలికి ఎవ్వరూ పోకుండా చేశారు.

ప్రధానివలనగుర్తి కూర్చునిమాట్లాడే గదిలో రెండు కేలిబోయిన గుండ్లు కనిపించినట్లు పోలీసులు చెప్పారు. రివాల్వర్ పేల్చిన ఆ వ్యక్తికి 30 ఏళ్లుంటాయనికూడా వారు అన్నారు.

కార్మికమంత్రి ఎం. పి. డిజోయిసా కూడా ఈ సంఘటన జరిగినప్పుడు అక్కడ వున్నారనీ, ఆయనకుగూడా గుండుదెబ్బ తగిలిందనీ అన్నారుగానీ, పోలీసులు వారు అదేమంతి ప్రమాదమైనదికాదన్నారు.

పోలీసు కాపలా ఏర్పడిన తర్వాత ప్రధాని బంగళాకెళ్లడానికి ఆదుర్దాగా వచ్చిన వారిలో మొదటివారు ప్రతిపక్షనాయకులు పేరేరా. తర్వాత భారత హైకమీషనరు శ్రీ వై. డి. గుండేవియా.

దుండగునిమీదికి కాపలావాని కాల్పు

ప్రధానిబంగళాకు కాపలావున్నవ్యక్తి పేల్చిన తప్పుడుగుండు లోపలికి పగలగొట్టి రివాల్వర్ పేల్చిన దుండగుని పైకి తుపాకి పేల్చానని, దుండగుని పిక్కకు గుండు దెబ్బ తగిలిందనీ స్వయంగా చూశానంటూ ఒకరు చెప్పారు.

అప్పటికిలో ప్పర్శన్లు ముగ్గురు ప్రధానికి అవసరమన్ చేస్తున్నారు. శ్రీమతి బండారనాయకే, వారి బిడ్డలు ముగ్గురూ అపరేషన్ థియేటరు ఇతరులు ఆదుర్దాగా వేచివున్నారు.

దుండగుడు ప్రధానిని వెంబడించి కాలుస్తూండగా, ఒక పెద్దమనిషి అడ్డం వెళ్లారనీ, ఆయనకుకూడా గుండుదెబ్బ తగిలి, పరిస్థితి ఆందోళనకరంగా వున్నదనీ తెలిసింది.

ప్రధాని విజ్ఞప్తి

బండారనాయకే అపరేషన్‌కుముందు ప్రజలకు చేసిన విజ్ఞప్తి ఇట్లా వుంది: "భిక్షువు దుస్తులు వేసుకొన్న ఒక దుర్మార్గుడు ఇవ్వాళ్లి ప్రొద్దున్న నా బంగళాలో నామీద రివాల్వర్ పేల్చాడు. అతనిపై పగతీర్చుకోవటానికి ప్రయత్నించవద్దనీ, తమను చూపవలసిందనీ అందరినీ అర్థిస్తున్నాను.

"ఈసమయంలో నిగ్రహం, ఓరిమి వహించవలసిందని నా దేశస్థులకు నా ప్రార్థన.

'మళ్ళీ నా ప్రజలకు నాపిపానుళ్ళి సేవ చేయగలగటానికి వైద్యులసహాయంతో సర్వథా యత్నిస్తాను.

'అందరూ శాంతంగా, ఓరిమితో వుండి, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏపనీ చేయవద్దని కోరుతున్నాను.

శాంతంగా ఉండవలసిందనీ, ధైర్యస్థైర్యాలతో ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనవలసిందనీ నాకు మన్నిహితులైన వారినీ, నాభార్యనూ, బిడ్డలనూ, తోటి మంత్రులనూ, మిత్రులనూ, శ్రేయోభిలాషులనూ అందరినీ కోరుతున్నాను.

'అవసర పరిస్థితి': సేనల సమాయత్తత

గవర్నరు జనరల్ శ్రీలంక అంతటా 'అవసరపరిస్థితి' ఏర్పడినట్లు ప్రకటించడంతో బహిరంగసభలూ, ఊరేగింపులూ వినోదకార్యక్రమాలూ అన్నీ నిషేధించబడినాయి.

(4 వ పేజీ చూడుడు)

కర్నూలుజిల్లా పాణ్యంలో ఏ మంటలుళ్ళ వ్యవసాయ కేంద్రమంత్రి శ్రీ లాల బహదూర్ శాస్త్రి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, మంత్రి పంచేదయ్య ప్రభృతులు హాజరైనారు.

రూర్కెలా ఉక్కుకర్మాగారంవద్ద రోలింగ్ మిల్లుల నిర్మాణంపూర్తి

రూర్కెలా, సెప్టెంబరు 24: రూర్కెలా ఉక్కు కర్మాగారంవద్ద నిర్మిస్తున్న ఉక్కు రోలింగ్ మిల్లు పనేను పూర్తిఅయింది. దీనికి 44 వేల టన్నులఉక్కు పట్టింది. ఇంతటి పెద్ద రోలింగ్ మిల్లు ఆసియాలో మరెక్కడా లేదు.

ఈ భవనంశాలూకు పైకప్పులో ఆఖరుచట్రాన్ని నిన్న బిగించారు. దీని బరువు 9 టన్నులు. ఈ సందర్భంలో ముక్తపరిగా ఏర్పాటైన ఉత్సవానికి స్థానిక డైరెక్టర్ శ్రీ యం. గణపతి అధ్యక్షత వహించారు.

ఈభవనాల నిర్మాణం 18 నూపాల్లో పూర్తిఅయింది. 928 మీటర్లు పొడుగు, 386 మీటర్ల వెడల్పుతో, 225 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో వీటిని నిర్మించారు.

ఖిలాయ్‌లో ఉక్కుకు అంకురార్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: ఖిలాయ్‌లో ప్రప్రథమంగా పేరు ఉక్కు పాథించినట్లు, ఈప్రాజెక్టుప్రజాపంబంధాల ఉద్యోగినుంచి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఖిలాయ్ ఉక్కు కర్మాగారం ఖాండ్రీలో నిర్మించిన అయిగుటన్నుల విద్యుత్ కొలిమికి, జనరల్ మేనేజర్ శ్రీ యస్. సి. శ్రీవాస్తవా ఈ మధ్యాహ్నం ప్రారంభోత్సవం జరిపారు.

ప్రాజెక్టుపనులకు కావలసిన అచ్చు తియ్యరీలో ఈ ఖాండ్రీ ఉక్కును ముఖ్యంగా ఉపయోగిస్తారు.

విమాన ప్రమాదంలో 53 మంది మృతి

బోర్డోలోవద్ద దుర్ఘటన

బోర్డో, సెప్టెంబర్ 25: నిన్న రాత్రి 8 గంట 12 తరువాత ఇక్కడ నుంచి బయలుదేరిన ఫ్రెంచి విమానం ఒకటి, ప్రయాణం ప్రారంభించినతొద్దే పొగకండ్లలో పడి తగులబడి నేల కూలినందున 53 మంది మరణించారు.

ఈ విమానంలో 9 మంది ఉద్యోగులతోపాటు మొత్తం 65 మంది ప్రయాణం సాగించారు. వీరిలో ముగ్గురు పిల్లలతోసహా ఈ ముగ్గురిలో 13 వేలల వయస్సుగల ఒక శిశువుతూడా ఉంది. 12 మంది బ్రతికి బయటపడ్డారు. ఫ్రెంచి కమెరూన్స్ ఆరోగ్యమంత్రి శ్రీ పెకానికో ప్రమాదంనుంచి తప్పించుకున్న వారిలో ఒకరు. విమాన శిథిలాలలో ముగ్గురు పిల్లల శవాలు కనిపించాయి.

విమానం పారిస్ నుంచి నుదానీ రిపబ్లిక్‌లోని ఆబిజీ జాన్, బిజరీకోస్టు, బమాకోలకు వెడుతూ ఇక్కడ రెండు గంటలసేపు నిలిచి, పెట్రోలు నింపుకున్నది. ప్రమాదంలో మరణించిన 28 మంది శవాలు బయటపడ్డాయని ఈ ఉదయం ప్రకటన చెలువడింది.

నాలుకపై పాముకాటు: దానినే కరవబోయి భంగపాటు!

మెల్బోర్న్, సెప్టెంబరు 24: పాట్రిక్ జోసెఫ్ ఓరూర్క్ అనే వ్యక్తి పాము తల కొరకబోయి నాలుకమీద కాటు వేయించుకొని, ఈవేళ ఆస్పత్రిలో చేరి కోలుకుంటున్నాడు.

ఓరూర్క్, ప్రభుత్వ నీటి సరఫరా శాఖలో ఉద్యోగి. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో ఆస్ట్రేలియా సైన్యం బర్మాలో ఉన్నప్పుడు కందలాది పాముల తలలు కొరికి తినేవనీ, ఈ ఒక్క సందర్భంలో నే విఫలదవయ్యానని అతడు చెప్పాడు.

తనూరు పాము తల కొరకడానికి ప్రయత్నించగానే తన కట్టుకు పట్టు పట్టువిడిచాయని అతడు అన్నాడు. వెంటనే అతని నాలుకమీద పాముకోటు వేసినా, దానిని దంపేసతగువాడే అతడు పడిపోయాడట. ఈ సంఘటన ఇక్కడకు 215 మైళ్లు ఉత్తరంగా ఉన్న "స్నోవీహిల్" వద్ద జరిగింది.

గోదావరి వరద దెబ్బ

నివేదికలు పంపాలని కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 24:— గోదావరి నదికి కూళ్ళదగ్గర పడిన గండి వలన 80 బదరపు మైళ్ళ విస్తీర్ణంలో 45 గ్రామాలకు దెబ్బ తగిలినట్లు అని ఇంకా నీళ్ళలోనే వున్నట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు నివేదిక ద్వారా తెలుస్తున్నది. నది ఇప్పుడు మామూలు మట్టానికి వచ్చి నా నీరు తీయటానికి ఇంకా మూడు వాలుగు రోజులు పట్టవచ్చును.

వరదలవలన పైరులకు కలిగిన నష్టమును జాగ్రత్తగా అంచనా వేసి రిమిషన్ ప్రతిపాదనలు పంపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లను కోరింది.

ఇటీవల వచ్చినగోదావరిలో యానమ్ గుర్రు, కొల్లేరు వరద వచ్చినప్పుడు శాలుగు అణాలలోపు పంటకు పూర్తి రిమిషన్ 4 నుండి 6 అణాల పంటకు పగం రిమిషన్ ఉత్తర్వు చేసి వున్నారు. ఇటీవలి గోదావరి వరద దెబ్బ తిన్న ప్రాంతాలకు కూడా అదేవిధంగా రిమిషన్‌లు మంజూరుచేయవచ్చును.

కూళ్ళదగ్గర పడిన గండిని 21 వ తేదీన రింగ్ బండ్ పోసి పూడ్చివేట్ట ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. కోరింగ గండిని పూడ్చటానికి కొంత కాలం తీసుకుంటుందనీ గోదావరినీళ్లను పటిష్టం చేయుటకు అవసరమైన ధనం చేకూర్చవలసిందిగా కేంద్రాన్ని కోరదలచినట్లు కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు.

1961 లో దేశవ్యాప్తంగా జనాభా లెఖ్ఖల సేకరణ

కమీషనర్ మిత్రా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: జనాభా లెఖ్ఖల సేకరణ, సిక్కిం, జమ్మూ, కాశ్మీర్ లతోసహా యావద్భారత దేశంలోను, ఇంకా అనేక ఏజెన్సీప్రాంతాల్లోను 1961 లో జరుగుతుందని జనాభా లెఖ్ఖల కమీషనర్ శ్రీ అశోక్ మిత్రా నేడిక్కడ వెల్లడించారు. స్వాతంత్ర్యం లభించినపిమ్మట దేశంలో జనాభా లెఖ్ఖ ను సేకరించటం ఇదే ప్రథమం.

నేడిక్కడ ప్రారంభమైన రాష్ట్ర సూపరింటెండెంట్లసమావేశంలో ప్రసంగించారు శ్రీ మిత్రా ఇంకా ఈ విధంగా తెలియజేశారు. "పంచవర్ష ప్రణాళికలద్వారా దేశాభివృద్ధికి పంకల్పించిన మహత్తరమైన ప్రయోగం ఒకటి ప్రారంభంకానున్న సమయంలో 1951 జనాభా లెఖ్ఖలు సేకరించబడ్డవి. ఈ పారి జరుగనున్న జనాభా లెఖ్ఖల ద్వారా దేశంలో ఎంత అభివృద్ధిజరిగింది లెఖ్ఖకట్టటానికి వీలుంటుంది. అంతేకాకుండా సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో ఇకముందు ఎవిధంగా కృషి జరుగవలసినదీ కూడా నిర్ణయించటానికి ఈ లెఖ్ఖలు తోడ్పడుతవి. ఇది వరలో మాదిరి కాకుండా, ఈ జనాభా లెఖ్ఖలు, సాంఘిక ప్రధానమైన శాస్త్రీయ వివరాలను సమకూర్చి, పటిష్టమైన ఆర్థిక విధానాల రూపకల్పనకు, అవరణలో ఈ విధానాలు ఎంతవరకు ఫలప్రద మయ్యేదీ పరీక్షించటానికికూడా సహాయకరంగా ఉంటవి.

వచ్చే జనాభా లెఖ్ఖలలో మొదట వ్యవసాయము, రెండు గృహ్య కలపాలు, మూడు వ్యక్తిప్రత్యేకాల ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించిన ప్రతిపదిక ఆర్థిక సమాచార సేకరణ, పరిశీలనలకు ప్రాధాన్యం ఉంటుంది. దేశంయొక్క ఆర్థికాభివృద్ధిని లెఖ్ఖకట్టటంలో వృత్తి, పారిశ్రామిక వ్యాపారవృత్తులను తెలిపే రెండు ప్రత్యేక పట్టికలను తయారుచేయటానికి కూడా పూనికి జరుగుతుంది.

రాజ్యాంగం పేర్కొన్న నుతి, సాంఘిక వివరాలతోపాటు, పట్టాలు, పరిశ్రమలు, సంస్కృతి, విద్య-ఇవన్నీ ఎంతవరకు అభివృద్ధి చెందినదీ కూడా 1961 జనాభా లెఖ్ఖలలో పెల్లడి అవుతుంది.

వృత్తి, పారిశ్రామిక వర్గీకరణను, వయస్సు, స్త్రీ పురుష విభజితి, ఇంకా విద్య మీదికి చెందిన అంశాలు ఆధారంగా పరిశీలించి చూడాలని ఉద్దేశిస్తున్నాము.

జనాభా లెఖ్ఖల పథకం ప్రకారం, వివిధ వ్యాపారవృత్తులనుంచి దాదాపు 10 లక్షలమంది పౌరులు నిష్కార్థంగానూ, ఎలాంటి ప్రతిఫలంగూడా ఆశించకుండానూ ఈ పనికి తోడ్పడతారు. పదిలక్షలమంది గౌరవ ఉద్యోగులు (ఎన్యూమరేటర్లు) 80 లక్షల పిల్లలకు గృహాలను దగ్గించి 40 కోట్ల పౌరులనుంచి సమాచారాన్ని సేకరిస్తారు. ప్రభుత్వం, దేశవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్ళి కోటానికి జనాభా వద్ద అవకాశం కలిగిస్తుంది.

"అభివృద్ధిలో ఇక ముందడుగు మాదే"

6,000 మైళ్ల పర్యటన ముగింపు: శ్రీ కృశ్చేవ్ తుది ప్రసంగం

వాషింగ్టన్, సెప్టెంబరు 24: రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ అమెరికాలో 6,000 మైళ్లు పర్యటించినపిమ్మట, అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో ప్రపంచసమస్యలపై సమాలోచనలకుగాను నేటిరాత్రి ఇక్కడకు వచ్చారు.

శ్రీ కృశ్చేవ్‌తో కాంప్‌డేవిడ్‌లో జరగనున్న చరిత్రాత్మకమైన సమాలోచనలకు సన్నాహంగా అమెరికా అధ్యక్షుడు గత మూడురోజులుగా తన సలహాదారులతో చర్చలను చురుకుగా కొనసాగించారు.

శ్రీ కృశ్చేవ్ ఇంకా కొంతసేపటికి వాషింగ్టన్‌కు చేరనున్నారనగా శ్రీ ఐసెన్‌హోవర్ నేటి ఉదయం తన భవనంలో విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్‌తోను, విదేశాంగ శాఖకు చెందిన తదితరఅధికారులతోను సమాలోచనలు పూర్తిచేశారు.

శ్రీ కృశ్చేవ్ వాషింగ్టన్‌కు చేరిన 2 గంటలలో నే ఐసెన్‌హోవర్‌తో కలసి, కటోసిక్ కొండలలో ఉన్న కాంప్ డేవిడ్‌కు వెళ్ళి రహస్యంగా సమాలోచనలు జరుపుకుంటారు. అమెరికా, రష్యాలు అంగరక్షకుల కాపలా క్రింద, అరణ్యం మధ్యగా వుండి ప్రపంచంతో సంబంధం లేనట్లుగా ఉన్న కాంప్ డేవిడ్‌లో, కొయ్యలతో నిర్మించిన భవనంలో సమావేశ మవుతున్న ఈ ప్రపంచవాయకు విద్వేషాలు ఉభయ దేశాలమధ్య ఏర్పడిన ప్రచ్ఛన్నయుద్ధపు కారుమేఘాలను కొంత వరకైనా తొలగించు కొనడానికి ప్రయత్నిస్తున్నారు.

శక్తివంతమైన రెండుదేశాల నాయకులు జరుపుకొనే ఈ సమాలోచనల వల్ల ప్రాప్తించిన దేశాలమధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గిపోగలవనే ఆశ పెద్దగా ఎవ్వరికీ లేదు. చివరకు శ్రీ ఐసెన్‌హోవర్ కూడా, తెల్లవసమస్యమీద, ఆందోళన కలిగిస్తున్న ఇతరసమస్యలమీద పరోక్షకమైన రాజీ సూచనను రష్యా ప్రధాని చేయగలడనే నమ్మకం తనకు లేదని ప్రకటించి ఉన్నారు.

ఇక అమెరికాపర్యటనలోరష్యాప్రధాని చేసిన ప్రకటనలు, ఆయన ప్రపంచ కమ్యూనిజం వాయకుడుగా కాంప్ డేవిడ్‌కు వెళుతున్నాడని, మిత్రిభావముతో మాట్లాడినా, బలవంతుడనే స్వభావం వ్యక్తం చేయగలడని అమెరికాలో కొందరికగల అనుమానాలు గృహపడ్డాయి.

పడగ చుట్టుం; పాము పగ!

హైదరాబాదు, సెప్టెంబరు 25: ఇటీవల పెద్దంగ వరదలో అయిదు అడుగుల పాముపడగమీద రెండు ఎలుకలను ఎక్కించుకొని చలత్రణంగా అవతలగట్టు చేరిన సంఘటన తెలియవచ్చింది.

వింతగా కనిపించినా యదార్థమైన ఈ సంఘటనను చూచి జనం అంతా విస్తుపోయారు.

ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూచిన పీర్పూరు న్యాయవాది శ్రీ హరిహరిరావు ఇల్లా చెప్పారు: "రెండు ఎలుకలు గుళ్ళు వేసుకుంటూ వస్తున్న వరదనుండి బయటపడేందుకు ఆ జన్మశత్రువైన పాము పడగమీద కూర్చున్నాయి. తన ప్రాణాన్ని రక్షించుకునే అవసరంలో ఆ పాము ఈ రెండు ఎలుకలనుకూడా అల్లాగే అవతల ఒడ్డు చేర్చింది."

ప్రణాళిక ప్రచారం

కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: అఖిల భారత కాంగ్రెస్ కార్యవర్గం నేడు చుట పరూపేశామై, చండీఘర్ లోజరుగనున్న ఎ. ఐ. సి. సి. సభలో ప్రధాన చర్చనీయాంశమైన తృతీయ పంచవర్ష ప్రణాళికకు కాంగ్రెసు ఆ పంథం పిదించేసిన నివేదికను మరికొంత చర్చించింది. ఈ సెలారంభంలో కార్యవర్గం సమావేశమైనప్పుడు ఈ నివేదికపై జరిగిన అసమగ్రమైన చర్చలు నేటితో పూర్తిఅయినాయి.

కార్యవర్గం నేడు జరిపిన చర్చలలో పాల్గొన్న సభ్యులు ప్రణాళికనుగురించి ప్రజలలో విరివిగా ప్రచారం చేయవలసిన ఆవశ్యకతను, ప్రణాళికను అమలు జరపడంలో అనధికార సంస్థలు నిర్వహించవలసిన ప్రముఖపాత్రను గురించి హెచ్చుగా చెప్పారట.

ఈ సందర్భంలోనే ప్రణాళిక అనేదానికి అంగులోను ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలోవుండే కంట్రోల్సు వగైరాలను వ్యతిరేకిస్తూ దేశంలో స్వతంత్ర పార్టీ వంటి సంస్థలు కొన్ని తలెత్తడాన్ని గురించికూడా కార్యవర్గంలో ప్రస్తావన జరిగిందట. ఇలా వ్యతిరేక వాతావరణం పెరుగుతున్నందున, సభల ద్వారానూ, కరపత్రాలద్వారానూ ప్రణాళికా ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు.

దక్షిణ రైల్వే

1959 అక్టోబరు 1 వ తేదీనుండి రైళ్ల రాకపోకలలో మార్పులు

ఈ రైల్వేమీద రైళ్ల రాకపోకలలో 1959 అక్టోబరు 1 వ తేదినుండి అమలులోకి రాగల మార్పులవిషయమై చేయబడిన ప్రకటనకుతోడు, ఆంధ్రప్రదేశ్ యందు నడుచున్న యితర పాసింజరు రైళ్ల రాకపోకలలోని ముఖ్యమైన మార్పులు యీ క్రింద వివరింపబడినది :

1 క్రొత్తగా ప్రవేశపెట్టబడిన రైళ్లు

మీటర్ గేజి

రైలు నెం.	వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
1147	కొట్పాడి-పాకాల పాసింజరు	కొట్పాడి జంక్షన్	15-10	పాకాల జంక్షన్	17-25
1148	పాకాల-కొట్పాడి పాసింజరు	పాకాల జంక్షన్	09-50	కొట్పాడి జంక్షన్	11-55

2 రద్దుచేయబడిన రైళ్లు

రైలు నెం. & వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
మీటరు గేజి				
247 కొట్పాడి-ధర్మవరం పాసింజరు	కొట్పాడి జంక్షన్	15-07	పాకాల జంక్షన్	17-35
248 ధర్మవరం-కొట్పాడి పాసింజరు	పాకాల జంక్షన్	09-05	కొట్పాడి జంక్షన్	12-05

3 క్రొత్తగా రైలు ఆగుస్థలము :

రైలు నెం.	వివరము :	స్టేషన్
	బ్రాడ్ గేజి	
79	కృష్ణా-విజయవాడ ఎక్స్‌ప్రెస్/పాసింజరు	వెంకటాపురం
442	గూడూరు - మద్రాసు ఎక్స్‌ప్రెస్/పాసింజరు	వెంకటాపురం
	మీటరు గేజి	
225	మచిలీపట్నం-భద్రాచలం పాసింజరు	తెన్నేరుహాలు
265	మచిలీపట్నం-మాచర్ల పాసింజరు	కొజువాలు
247	కొట్పాడి-ధర్మవరం పాసింజరు (1147 నెంబరుగా పిలువబడునది)	ముదిరేపల్లిహాల్టు
248	ధర్మవరం-కొట్పాడి పాసింజరు (1148 నెంబరుగా పిలువబడునది)	ముదిరేపల్లిహాల్టు
262	దొనకొండ-మచిలీపట్నం పాసింజరు	తెన్నేరుహాల్టు

5 రైళ్లు ఆగని స్థలము :

రైలు నెం. & వివరము :	స్టేషన్
బ్రాడ్ గేజి	
468 నరసాపూరు-నిడదవోలు పాసింజరు	నుంచిలిహాల్టు
467 నర్సాపూరు-నిడదవోలు పాసింజరు	గోరింట్లహాల్టు
	లంకలకోడేరు
	శివదేవునిచిక్కలహాల్టు
	శృంగవృక్షముహాల్టు
	పెన్నాడ అగ్రహారం
	మరచిలిహాల్టు
	సత్యవాడహాల్టు

మీటరు గేజి

రైలు నెం. & వివరములు :	స్టేషన్
231 మచిలీపట్నం-హుబ్లి పాసింజరు	తెన్నేరుహాల్టు
1034 నరసరావుపేట-గుడివాడ పాసింజరు	తెన్నేరుహాల్టు
247 కొట్పాడి-ధర్మవరం పాసింజరు (1147 అని నెంబరు యివ్వబడినది)	కొత్తిరోటహాల్టు
248 ధర్మవరం-కొట్పాడి పాసింజరు (1148 అని నెంబరు యివ్వబడినది)	

5 రైళ్ల రాకపోకలలో మార్పులు

బ్రాడ్ గేజి

రైలు నెం.	వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
438	గూడూరు - అరక్కోణం పాసింజరు	గూడూరు జంక్షన్	06-00	అరక్కోణం జంక్షన్	12-35
442	గూడూరు - మద్రాసు ఎక్స్‌ప్రెస్ పాసింజరు	గూడూరు జంక్షన్	18-05	మద్రాసు సెంట్రల్	21-45
405	రేపల్లె - తెనాలి పాసింజరు	రేపల్లె	09-55	తెనాలి జంక్షన్	11-07
407	రేపల్లె - గుంటూరు పాసింజరు	రేపల్లె	18-30	గుంటూరు జంక్షన్	16-25
402	గుంటూరు - రేపల్లె పాసింజరు	గుంటూరు జంక్షన్	06-50	రేపల్లె	09-40
408	గుంటూరు - తెనాలి పాసింజరు	గుంటూరు జంక్షన్	17-20	తెనాలి జంక్షన్	18-20
465	నరసాపూరు - నిడదవోలు పాసింజరు	నరసాపూరు	05-00	నిడదవోలు	08-55
468	నరసాపూరు - నిడదవోలు పాసింజరు	నరసాపూరు	22-00	నిడదవోలు	02-20
RC 8	సామర్లకోట - కాకినాడ పాసింజరు	సామర్లకోట జంక్షన్	10-00	కాకినాడ పోర్టు	10-40
RC 9	సామర్లకోట - కాకినాడ పాసింజరు (RC 7 గా నెంబరు యివ్వబడినది)	సామర్లకోట జంక్షన్	17-45	కాకినాడ పోర్టు	18-22
RC 15	కాకినాడపోర్టు-తాడేపల్లిగూడెం పాసింజరు	కాకినాడ పోర్టు	7-00	తాడేపల్లిగూడెం	12-00
RC 6	కాకినాడ పోర్టు - సామర్లకోట పాసింజరు	కాకినాడ పోర్టు	16-20	సామర్లకోట జంక్షన్	17-00
RC 10	కాకినాడ పోర్టు-సామర్లకోట పాసింజరు	కాకినాడ పోర్టు	22-30	సామర్లకోట జంక్షన్	23-20
	మీటర్ గేజి				
231	మచిలీపట్నం - దోనకొండ పాసింజరు	మచిలీపట్నం	13-10	దోనకొండ	22-40
1043	మచిలీపట్నం - పత్తిపల్లి పాసింజరు	మచిలీపట్నం	05-20	పత్తిపల్లి	14-10
1045	మచిలీపట్నం - నరసరావుపేట ఎక్స్‌ప్రెస్/పాసింజరు	మచిలీపట్నం	17-30	నర్సరావుపేట	00-05
1048	దోనకొండ - గూడూరు పాసింజరు	దోనకొండ	13-00	గుంటూరు జంక్షన్	16-35
1194	గుడివాడ - భీమవరం పాసింజరు	గుడివాడ జంక్షన్	03-00	భీమవరం జంక్షన్	07-00
1199	భీమవరం - గుడివాడ పాసింజరు	భీమవరం జంక్షన్	18-30	గుడివాడ జంక్షన్	23-00
245	పాకాల - ధర్మవరం పాసింజరు	పాకాల జంక్షన్	06-45	ధర్మవరం జంక్షన్	14-25
1154	కొట్పాడి - రేణిగుంట పాసింజరు	కొట్పాడి జంక్షన్	04-05	రేణిగుంట జంక్షన్	10-15
1057	హిందూపూరు - అనంతపూరు పాసింజరు	హిందూపూరు	05-00	అనంతపూరు	10-50

6 ఇతర మార్పులు

ఇతర రైళ్ల రాకపోకలలో మార్పులకున్నూ, మధ్యస్టేషనులలో రైళ్లు ఆగు వేళలకున్నూ, స్టేషనులయందు వేలాడ గట్టబడియున్న టైటు టైం టేబిల్సు గాని లేక స్టేషనులలో విక్రయింపబడు టైం టేబిల్సు గాని చూడవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

నోటీసు

విశాఖపట్నంజిల్లా జడ్జి కోర్టులో
ఓ. పి. 53/59

లేటు జనాబ్ ముని మహమ్మదాలీగారికి వసూలు కావలసిన బాకీల విషయమై.

పిటిషనర్లు: 1. ముని హబీబ్ రహమాన్, 2. హజారామ్ముని బిబి.

లేటు జనాబ్ ముని మహమ్మదాలీగారికి, పిటిషనరు కుమారుడనిన్ని, పిటిషనరుభార్య అనిన్ని వారు తప్ప యితర బంధువు లెవరూ లేరనిన్ని వారి ముఖ్య వారసులనిన్ని కాగా లేటు జనాబ్ ముని మహమ్మదాలీగారికి లోకులువల్ల బాకీలు వసూలు చేసుకొనుటకు పిటిషనర్లే హక్కుదార్లుఅనిన్ని కాగా ఆ నెంబరులో కాలంచేసిన జనాబ్ ముని మహమ్మదాలీగారికి వసూలు కావలసిన పైకములు వసూలు చేసుకొనుటకు తమకు సర్టిఫికేటు యిప్పించుమనిన్ని కోరుచు పైనెంబరున పిటిషను దాఖలు చేసియున్నారు. కాబట్టి అందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల 28-9-59 లేదీ ఉదయం 11 గంటలకు కోరుకు స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరై తెలియచేసుకొనవలెననిన్ని లేనియెడల మీ పరోక్షమందు విమర్శింపబడి పిటిషనర్లకు సర్టిఫికేటు జారీచేయబడునని న్ని యిందుమూలముగా తెలియచేయడమైనది.

నిష్ట సోమయాజులు, బి.ఎ.బి.ఎల్.
పిటిషనర్ల అడ్వకేటు.
విశాఖపట్నం, 9-9-59.

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఈ క్రింది సంతకము చేసినవారిచే ఈ 1870వ ల ఎస్టిమేటుగల యిరవై ఆగు పనులకు 8-10-59 తేదీ సా॥ 4 గంటల వరకు సీలు చేసిన టెండర్లు, దాఖలుచేసికొనబడును. పనుల వివరములు, టెండరు ఫారములు, కావలసిన పరిమాణములు పైపనులకు చెల్లించవలసిన ధరావతు మొత్తములుగల టెండరు నోటీసుల సెటు 1 టకి రు. 1 వంతున 30-9-59 తేదీ సా॥ 5 గంటలవరకు ఆఫీసు పని దినములలోను, ఆఫీసు గంటలకులోను మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవలెను.

టెండర్లను అంగీకరించు అధికారము గలవారు కంట్రాక్టు-కమిటీ లేక కౌన్సిలు. వీరికి దాఖలైన యే టెండరు నైనా కారణములు తెలుపకుండా నిరాకరించుటకుగాని, లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు అధికారములుండు.

ఎం. హమీద్ హుస్సేన్,
మునిసిపల్ కమిషనరు, అనకాపల్లి

బాల్ బాడ్మింటన్

ఖమ్మంలో జాతీయ పోటీలు ఏర్పాటు

మద్రాసు, సెప్టెంబరు 25: జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ ఏడాది డిసెంబరు 20 నుంచి 27-వ తేదీవరకు పశ్చిమ గోదావరి జిల్లా ఖమ్మంలో జరుగుతాయి.

ఈ పోటీలను ఆంధ్రరాష్ట్ర బాల్ బాడ్మింటన్ సంఘం నిర్వహిస్తుంది. మద్రాసు (క్రిందటివేడాది చాంపియన్‌షిప్ గెలుపొందిన జట్టు), హైదరాబాదు, ఆంధ్ర, మైసూరు, కేరళ, బొంబాయి, బీహార్, పశ్చిమ బెంగాల్ మహారాష్ట్ర, గుజరాత్ జట్లు పాల్గొంటనని తెలుపుతున్నది.

జాతీయ బాడ్మింటన్ (పటేల్) చాంపియన్‌షిప్ పోటీలు బీహార్ బాడ్మింటన్ సంఘం యాజమాన్యాన డిసెంబరు 4 నుంచి 13-వ తేదీవరకు జమ్‌షెడ్‌పూర్‌లో జరుగుతాయి.

సంగ్రహ వార్తలు

అంతర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ టూర్నామెంటు తూర్పు మండలం మొదటిరౌండులో సెప్టెంబరు 24-వ తేదీని కటక్‌లో బీహార్ జట్టు 3-0 గోల్సుతో ఉత్కళాన్ని ఓడించినది.

ఈ టూర్నామెంటు సెమిఫైనల్ రౌండులో పశ్చిమ, దక్షిణ మండలాల జట్టులకు అక్టోబరు 4-వ తేదీని బరోడాలో పోటీ జరుగుతుంది.

ప్రకటన

ఆయుర్వేదవైద్యుల రెజిస్ట్రేషన్ ఆక్టు ననుసరించి రిజిస్ట్రేషన్ పొందినవారి నుండి, ఆక్టు ననుసరించి రిజిస్ట్రేషన్ పొందుటకు అర్హతకలిగిన వారినుండి కడపలో 1959 సం॥ అక్టోబరునుండి ప్రారంభించుకొనున్న గ్రామవైద్య రెజిస్ట్రేషన్లకోర్సులో ప్రవేశంకొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. కొద్ది పాటి శిక్షణ్ణ చికిత్సలు, టీకాలు, గ్రామీణ పారిశుద్ధ్యం, ప్రథమ చికిత్స, మొదలగువానితో సహా ఆయుర్వేద వైద్యములో 6 మాసములు శిక్షణ ఇవ్వబడును. ఈ కోర్సులో ప్రవేశముపొందదలచినవారు దరఖాస్తుఫారముల కొరకు 29-9-59 తేదీలోగా పక్క రూపాయి మనిఆర్డరు పంపుచూ ప్రధాన కార్యదర్శి కడపజిల్లా ఆయుర్వేద వైద్యమండలి కార్యాలయం బద్వేలుకు వ్రాసుకొనవలెను.

వైద్యరాజ, ఎ. ఆదిశేషప్ప.
ప్రధాన కార్యదర్శి.
కడపజిల్లా ఆయుర్వేద వైద్యమండలి
కార్యాలయం, బద్వేలు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 19/CN/59

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు/కన్‌స్ట్రక్షన్/ఎగ్మూరు/మద్రాసువారు యీ క్రింద వివరించిన పనులకు వేరువేరుగా వేలు వేసిన టెండర్లను 1959 అక్టోబరు 12 వ తేదీ సోమవారం మ॥ 1 గంటవరకు దాఖలుచేయ గోరుచున్నారు.

నెం.	పని పేరు.	పని సుమారు విలువ.	ధరావతు సొమ్ము. రు.	పని పూర్తి చేయవలసిన కాలం.	టెండరు ఫారం ఖరీదు. రు.
1.	తూర్పు మార్గము-ఉప్పుగొండూరు - చిన్న గంజాం మధ్య జంటమార్గం వేయుట. రెండవ లైనుకు మొరము కంకర సప్లయిచేసి, రైలుకు యెక్కించుట.	27,000	675	2 నెలలు	10
2.	పైరుతి మార్గం - విన్నమంగళం - తిరుపట్టూరు మధ్య జంట మార్గము వేయుట. వాణియంబాడి - జాలార్పేట మధ్య ఇసుక కంకర సప్లయి చేయుట.	8,880	222	6 నెలలు	10
3.	పైరుతి మార్గం - చిత్తిరై - ముకుందరాయపురం మధ్య జంట రైలుమార్గం వేయుట. చిత్తిరై - పాలింగరు మధ్య ఇసుక కంకర సప్లయి చేయుట.	46,500	1163	6 నెలలు	10
4.	పైరుతి మార్గం - ముకుందరాయపురం - లచేరి మధ్య జంటమార్గము వేయుట. ముకుందరాయపురం - తిరువలం మధ్య యిసుక కంకర వేయుట.	24,000	600	4 నెలలు	10

పైన తెలిపిన ధరావత్తు సొమ్ము చీఫ్ క్యాషియర్ దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు 3 వారికి 7-10-59 తేదీ బుధవారం మ॥ 12 గంటలకు లేక అంతకు ముందుగా చెల్లించి, పొందిన రశీదు టెండరుకు తప్పక జతపర్చి పంపవలెను.

1959 అక్టోబరు 12 వ తేదీ సోమవారం మ॥ 3 గంటలకు టెండర్లు తెరువబడును.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు పైపనులలో ఒక్కొక్క పనికి చెందిన ఒక్కొక్క సెట్టు ఫారమునకు రు. 10/ వంతున చీఫ్ క్యాషియరు, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు 3. లేక దక్షిణ రైల్వే మీద యేస్టేషన్ మాస్టరుకుగాని 1959 అక్టోబరు 7 వ తేదీ బుధవారం మ॥ 12 గం॥ లలోగా చెల్లించి పొందిన రశీదు దాఖలుపర్చి. డిప్యూటీ చీఫ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, ఎగ్మూరు, మద్రాసు-3 వారి నుండి పొందవచ్చును.

మద్రాసు-ఎగ్మూరు.
23.9.1959.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు,
(కన్‌స్ట్రక్షన్)

క్రీడారంగం

మద్రాసుపై ఉస్మానియా గెల్పు

అంతర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ దక్షిణమండలం ఫైనల్ చేరిక

అణ్ణామలైనగర్, సెప్టెంబర్ 24: అంతర విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ టూర్నమెంటు సెమిఫైనల్ రౌండులో నేడు ఇక్కడ ఉస్మానియాజట్టు 2-1 గోల్సుతో అణ్ణామలైను ఓడించినది.

ఫైనల్‌లో శనివారం సెప్టెంబరు 26 వ తేదీని ఉస్మానియా, మైసూరుజట్లకూ పోటీ జరుగుతుంది.

ప్రథమార్థంలో ఉస్మానియా ఫార్వర్డ్స్ ఎదురుపక్షం గోలుమీద నిరంతరాయంగా దాడులు సాగించారు. మొత్తంమీద ఆటలో ఉస్మానియా జట్టుదే పైచేయిగా వున్నది. ఉస్మానియా తరపున బి. ఆర్. రామకృష్ణ ప్రథమార్థంలో ఒకగోలు, ఉత్తరార్థంలో ఒకగోలు చేశారు. మద్రాసు తరపున ఎ. హృదయరాజ్ ద్వితీయార్థంలో ఒకగోలు చేశారు. ఆట ఆఖరి నిమిషాల్లో మరొక గోలుచేసి సమఉజ్జీ కావడానికి మద్రాసు ఫార్వర్డ్స్ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

జట్లు: ఉస్మానియా-బి. ఎస్. రాజారాజ్ (కాప్టెన్), ఎస్. హుస్సేన్, వి. ఎమ్. కృష్ణరాజ్, ఎస్. హెచ్. హమీద్, జి. విశ్వనాథరావు. జి. మహమ్మద్ హుస్సేన్, ఖాన్ అబ్దుల్ హసన్ అహ్మద్, ఎస్. జహీరుద్దీన్ అన్సర్, ఎ. మెహియుద్దీన్ అరీఫ్‌అలీ, బకారి, బి. ఆర్. రామకృష్ణ.

మద్రాసు—ఎ. మదనగోపాల్ (కాప్టన్), సి. ఎస్. రాజశేఖర్, ఆర్. జవహర్ లాల్, జాషువా, ఎ. హృదయరాజ్, ఎస్. జి. చెవిడిక్, ఎస్. చొక్కలింగం, ఎ. ఒప్పిలామణి, ఫిలిక్స్ సూసై, ఐ. సోల్, ఎ. గుణశేఖరన్.

రెండవ పోటీలో మైసూరు జట్టువారు కలిసికట్టుగా సమర్థంగా ఆడినారు. కాని అమణ్ణామలై బాక్స్ బాలకృష్ణన్ షణ్ముగసుందరం వారి దాడులను ప్రథమార్థంలో విజయవంతంగా నిరోధించారు. మొదట అణ్ణామలై తరపున విన్సెంట్ ఒక గోలు చేశారు. విరామ సమయానికి ఒక నిమిషం ముందుగా మైసూరు తరపున రామన్న ఒక గోలు చేశారు.

ఉత్తరార్థంలో మైసూరు తరపున జబ్బార్ ఖాన్, ఇక్బాల్ అహ్మద్, మునిరామయ్య తల ఒకగోలు చేశారు.

జట్లు: మైసూరు-హెచ్బార్ లింగం, శివపాద్, అబ్దుల్ ఖాదిర్, ఎ. ఆర్. ఖలీల్, జె. మాస్కరెన్హాస్, ఎస్. ఎ. రహమాన్, ఎస్. ఇక్బాల్ అహ్మద్, మునిరామయ్య, అబ్దుల్ జబ్బార్ ఖాన్, ఎమ్. యాకూబ్, ఎన్. రామన్న.

అణ్ణామలై—ఎమ్. బాలకృష్ణన్, ఎ. పీటర్ ముదుటగన్, ఎస్. పి. మనోహరన్, పి. షణ్ముగసుందరం, కె. రాజేంద్రన్, పి. విన్సెంట్, డి. అబ్దుల్ ముతాలిఫ్, పి. రత్న సభాపతి, ఎస్. పి. కె. యుధిష్ఠిరన్, షణ్ముగనాథన్, హృదయరాజ్.

రగ్బీ ఫైనల్‌లో కలకత్తా జట్టు

కలకత్తా, సెప్టెంబరు 24 అఖిల భారత రగ్బీ టూర్నమెంటు సెమిఫైనల్ రౌండులో ఈవేళ కలకత్తా ఫుట్ బాల్ క్లబ్ జట్టు 10 పాయింట్లు (రెండు గోల్సు) - ఎనిమిది పాయింట్లు (ఒక గోలు, ఒక ట్రై) పోర్టుతో ఆర్మీనియన్స్‌ను ఓడించారు.

ఫైనల్ లో శనివారంనాడు కలకత్తా ఫుట్ బాల్ క్లబ్ జట్టుకు, దక్షిణ భారతి జట్టుకు పోటీ జరుగుతుంది.

జాతీయ ఫుట్‌బాల్

ఆంధ్రప్రదేశ్ జట్టుకు అజీజ్ నాయకత్వం

హైదరాబాదు, సెప్టెంబరు 24: జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ దక్షిణమండలం లీగ్ పోటీలు బెంగుళూరులో సెప్టెంబరు 27 వ తేదీనుంచి జరుగుతాయి. ఈ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు అజీజ్ నాయకత్వం వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్లు ఎన్నికైనారు:

గోల్-ప్రసాద్, పలీమ్.
బాక్స్-అజీజ్ (కాప్టన్), సుల్తాన్, అజమ్.
హాఫ్స్-కలీమ్, యూసఫ్ ఖాన్, పాట్రిక్, సాలీ (జూనియర్).
ఫార్వర్డ్స్-యూసఫ్, జానకిరామ్, ఉస్మాన్, జుల్ ఫికర్, జానకిదాస్, పుల్లయ్య, ఫణీస్.

ఈజట్టుకు మా కోచరు గానూ, శిక్షకుడుగానూ శ్రీ మాయిన్ నియమితులైనారు. సెప్టెంబరు 28 వ తేదీని కరళజట్టుతో పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు పాల్గొంటారు.

మద్రాసుజట్టు ఎన్నిక

మద్రాసు, సెప్టెంబరు 24: జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ దక్షిణ మండలం పోటీలలో పాల్గొనే మద్రాసు జట్టుకు ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్లు ఎన్నికైనారు:

అలెన్బీడేవిడ్, వేలాయుధం, ఆంజనేయులు, బాలగోపాల్ (కాప్టన్), సుందరమూర్తి, వీరరాఘవన్, విలియమ్స్, సుగునాథన్, కుప్పస్వామి, పురుషోత్తమన్, ఫ్రాన్సిస్, పారథసారథి, రాజబాదర్, రామమూర్తి, రహమాన్, శివా, పెమన్ సుందరరాజ్.

శ్రీ పి. కె. కురియన్ మా కోచరుగానూ, శ్రీ జాన్ జోసెఫ్ శిక్షకుడుగానూ నియమితులైనారు.

విలువిద్యా ప్రదర్శనం

ప్రొ. రామమూర్తి ప్రతిభ

మద్రాసు, సెప్టెంబరు 25: విలువిద్యలో దేశంలో కెల్లా అగ్రగణ్యులైన ప్రొఫెసర్ రామమూర్తి గత రాత్రి మెలాపూర్‌లో వి. సుందరేశ్వరర్ హాలులో తమ అసమానమైన ప్రతిభ ప్రదర్శించారు.

శ్రీ రామమూర్తి విజయనగరం వాస్తవ్యులు. వయస్సు 70 సంవత్సరాలు. యువకులకు మించిన శరీర దార్ఢ్యం కండపుష్టి కలిగినవారు.

లక్ష్యశుద్ధిలో ఏకాగ్రతలో శరసంధానంలో లాఘవంలో భారత పురుషుడైన ఏకలవ్యుని తలపుకు తెచ్చే శక్తి ఆయన సంతరించుకొన్నారు.

ఇద్దరు వ్యక్తులు నిలువుగా పట్టుకొని ఉన్న రెండు కర్రలను శ్రీ రామమూర్తి ఒక్క బాణంతో కొట్టినారు. దారంతో కర్రకుకట్టిన లక్ష్యాన్ని ఒకసుబ్బు(కోన్) చుట్టూ తిరుగుతూ ఉన్నదానిని భేదించారు. బాణం దారంలోనుంచి దూసుకొనిపోవడం ఒక విశేషం. తేరచిన గోడుగు ఊచలకు రంగురంగుల లక్ష్యాలు కట్టినారు. దానిని త్రిప్పుతూ ఉన్నారు. వాటిలో దేనినైనా నిక్షేపించమని శ్రీ రామమూర్తి కోరగా మదరాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ ఆకుపచ్చరంగులో ఉన్న లక్ష్యాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ రామమూర్తి బిందెకి అమ్ముతోడిగి గురి చూచి కోలదితీగలాలతో దానిని భేదించారు.

ఒక పరుపలో ఉన్న పది లక్ష్యాలను ఒకే బాణంలో కొట్టినారు శ్రీ రామమూర్తి.

ఆ తరువాత శ్రీరామమూర్తి కళ్ళకు గంత కట్టుకొన్నారు. ఒకరు కర్రకు దారంతో ఒకలక్ష్యం కట్టి దూరంగా నిలబడ్డారు. ఆ వ్యక్తి బిగ్గరగా తన పేరు చెప్పగానే లక్ష్యం ఆతనికి ఎంతదూరంలో ఉన్నది తెలుసుకట్టుకొని శ్రీ రామమూర్తి దానిని భేదించారు.

శ్రీ రామమూర్తి ప్రతిభను కొనియాడుతూ ఇంతటి లక్ష్యశుద్ధి పాండ్యునికూడా ఎవరూ తలంచలేరని శ్రీ కె. రాజా అయ్యర్ అన్నారు.

శ్రీ రాజమన్నార్ ఇలా చెప్పారు: "ఇది గొప్ప విద్య. మనదేశంలో అంతరించినదనే చెప్పవచ్చు. భారతదేశంలో అన్నికళల శాస్త్రాల యోగమంత్ర శాస్త్రాల సమన్వయం జరిగినది. యోగమంత్ర శాస్త్రాలలోకూడా నిష్ణాతులు కావలెనని శ్రీ రామమూర్తికి నున్న నైపుణ్యం అలవడడం స్థాయంకాదు." శ్రీ జి. జగదీశన్ వందన సమర్పణ చేశారు. ప్రొఫెసర్ రామమూర్తిచే అక్టోబరు 12, 13 తేదీలలో రెండు ప్రదర్శనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

యువతి హత్య

ఒంగోలు సమీపంలో

ఒంగోలు, సెప్టెంబరు 24: గుండ్లపల్లిలో మొన్నరాత్రి అంకమ్మ అనే 16 ఏండ్ల యువతిని ఎవరో హత్య చేశారు. శవాన్ని ఇక్కడి ఆస్పత్రికి పరీక్షనిమిత్తం తీసుకువచ్చారు. అద్దంకి పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. ఆశీర్వాదం దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

మద్రాసు రాష్ట్రంలో మరో వైద్య కళాశాల

మద్రాసు, సెప్టెంబరు 23: మద్రాసు రాష్ట్రంలో త్వరలో మరొక వైద్య కళాశాల ఏర్పడనున్నట్లు వైద్యశాఖల డైరెక్టరు వి. ఆర్. తెయ్యుసన్‌స్వామి చెప్పారు.

తంజావూరులో ఏర్పడనున్న ఈ కళాశాల సర్వహంగులతో అతి వేగంగా వుండగలదని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో మద్రాసులో రెండు, మధురలో ఒకటి మొత్తం మూడు వైద్యకళాశాలలు వున్నాయి.

ప్రభుత్వ వైద్యకళాశాల పట్టుల కార్యదర్శి, ఆపరేషన్ థియేటర్ లను ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రారంభించినప్పుడు జరిగిన సభలో వైద్య శాఖల డైరెక్టరు ఈ సంగతి వెల్లడించారు.

ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబరు 27

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా 7-15 సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శకలం 8 ఆం. వా. 8-15 హిం. వా 8-30 బంగారిబాయ్ 8-45 పిల్లలకొత్తి ఉర్దూ పాటలు 9 పిల్లల కార్యక్రమము.

మ॥ 12-30 చిత్రజగత్ 1 రంగవల్లి 1-30 ప్రాణికి సంగమ్ సంగీత 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా 2-20 బాలవినోదం 3 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 నగరవాణి 7 తె. వా. 7.15 కన్నడ శ్రోతలకు 7-30 అజంతా: నాటిక (హిందీ) 8 చిత్రగీతి 8-30 ఆంగ్ల ప్రసంగం 8-45 స్వీయకవితా పఠనము: హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ 9 ఆం. వా 9-15 ఉ. వా 9-30 సేఘుసంధేశము: నాటిక 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 8-45 కె. అనంతరామరావు: వయొలిన్.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 ఎ వలె 3-00 వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-14 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కె. అనంతరామరావు 8-00 ఎ వలె 9 15 లలిత సంగీత్ 9-30 ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని 7-0 తె. వా. 7-15 సంస్కృత కార్యక్రమము 7-45 సంగీత శకలం 8 ఆం. వా. 8-15 హిం. వా 8-30 బంగారిబాయ్ 8-45 పిల్లలకు కొత్తి ఉర్దూ పాటలు 9 పిల్లల కార్యక్రమము.

మ॥ 12-30 సుప్రభాత్ శివరాం 1-0 ఈమని శంకరశాస్త్రి: వీణ 1-30 ఆకాశవాణి రికార్డులు 1-50 తె. వా. 2-0 వాతావరణ సూచన.

సా॥ 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-0 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 లలిత సంగీతము 8-0 సుప్రభాత్ శివరామ్ 8-30 భక్తి నుండి రిలే 8-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 9-0 ఆంగ్ల వా. 9-15 లలిత సంగీతం 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (హైదరాబాద్ నుండి రిలే) 9-50 విరామ సంగీతం 10-0 భక్తిరంజని: కౌలజ్ఞాన తత్వాలు 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం, 7-00 యుడిప్పాడిల్ గళ్, 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తె. వా. 7-30 జి. ఎస్. దండపాణి: వీణ, 8-00 మధుర గీతం, 8-15 డి. పశుపతి.

మ॥ 12-30 కీర్తనలు, 1-00 ఉస్తాద్ హఫీజ్ అలీఖాన్: సరోద్, 1-30 గానసుందరి, 1-40 హిం. వా. 1-50 గీతసుందరి, 2-00 తె.వా. 2-10 గోటువాద్యం, వయొలిన్ 2-30 కౌల క్కాడ్ ఎస్. మహాదేవన్, 3-00 తిరుచ్చిబలె, 4-00 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎమ్. ఎస్. ముత్తప్ప భాగవతర్, 6-05 ప్రాంతీయ శేయిదిగళ్, 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 తె. వా. 7-30 ఆర్. పట్టమ్మాళ్: వీణ, 8-00 ఇందిరా పార్థసారథి, 8-30 ఢిల్లీ నుంచి రిలే, 8-50 సంగీతమాల, 9 00 ఆర్. శ్రీనివాస్, 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9-50 లలిత సంగీతం, 10-00

నౌకాదళోద్యోగి నానావతిపై హత్యానేరం విచారణ

నిందితుని భార్యకీ హతునికి 'సంబంధం': ప్రాసిక్యూషన్ కథనం

బొంబాయి, సెప్టెంబరు 23: భారత నౌకాదళానికి చెందిన కమాండర్ కవాస్ మానెక్ షా నానావతి పై. ప్రేమ్ భగవాన్‌దాస్ అ మహాజ అనే స్థానిక వ్యాపారస్థుణ్ణి హత్య చేసినట్లు ఆరోపించబడిన నేరం విచారణ నేడు ప్రారంభమయింది.

ఆహూజాతో తన భార్య సిల్వియాకు సంబంధం ఏర్పడిందని తెలుసుకొన్న మీదట నానావతి ఈ హత్య చేసినట్లు ప్రాసిక్యూషన్ వారు కేసు వివరణలో పేర్కొన్నారు.

పెరుస్సు జడ్జి శ్రీ ఆర్. బి. మెహతా ముందు దాఖల్ అయిన చార్జ్ షీటును కోర్టు రిజిస్ట్రారు చదివారు. నానావతి ఉద్దేశ పూర్వకంగా ఆహూజా మరణానికి కారకుడై ఇండియన్ పినల్ కోడ్ లోని 302 సెక్షన్ క్రింద నేరం (హత్య) నేరం చేశాడని అందులో వుంది.

కమాండర్ నానావతి తాను నిర్దోషి' నని, విచారణ జరిపించవలసిందని విన్నవించుకొన్నాడు.

ఆ మీదట 9 మంది జ్యూరీతో స్పెషల్ జూరీ ఏర్పాటు చేయబడింది.

చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నానావతిపై కేసును. ఇట్లా వివరించారు: నౌకాదళంలో ఉన్నతి పదవిలోవున్న నానావతికి 37 ఏండ్లు. అత్యంత సమర్థులయిన నౌకాదళోద్యోగులలో ఈయన ఒకరు. ఈయన ఈ సంవత్సరం ఏప్రిల్ 27 న యూనివర్సిటీ మోటార్స్ పాపులర్ రేసు భగవాన్‌దాస్ ఆహూజాను, ఆయన ఇంట్లో, పడక గదిలో, రివాల్వరుతో కాల్చి చంపాడు. ఆహూజా ఏమీ చేయలేక పోయాడు.

ఆహూజా ఇంటికి వెళ్లటానికి ముందు నిందితుడు తనభార్య సిల్వియా నీ, ముగ్గురు పిల్లల్నీ మధ్యాహ్నపు ఆటకు ఒక సినిమాహాలుకూ తీసుకు వెళ్ళాడు. వాళ్ళను అక్కడ దిగవిడిచి ఐ. ఎన్. ఎస్. మైనూరుకు వెళ్ళి ఉద్యోగ విధుల నిర్వహణకై తన కేటాయించబడిన రివాల్వరును తీసుకొన్నాడు. అందులో ఆరు తూటాలకు సరిపోను గుళ్ళు వున్నాయి. అక్కడినుంచి నరాసరి ఆహూజా ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో ప్రవేశించి నేరుగా పడకగదిలోకి వెళ్ళాడు. కొద్ది నిముషాల్లో ఫాం, ఫాం అని మూడుసార్లు ట్రిగ్గర్ నొక్కి నట్టు వినపడింది. కాస్త్రు పక్కగా తేరుకుని ఆహూజా పడకగదిలో కుచ్చిపడివున్నాడు.

వాడు అడ్డగించబోగా నానావతి రివాల్వరు మీద ధియోరెటికి పరిగెత్తాడు. తనతోటి వుద్యోగి అయిన ఒకరి వద్దకు వెళ్ళి, అత్యవసరం పనులు అని ఆయనకు అప్పజెప్పి, తాను వెళ్లి పోలీసులకు లొంగిపోవాడు.

భార్య వృత్తాంతం

నానావతి సిల్వియాను 1949 లో ఇంగ్లాండులో పెళ్లి చేసుకొన్నాడు. వీరు 1957 డిసెంబరులో బొంబాయి వచ్చారు. కొలాబాలోని ఒక ఇంట్లో నివసిస్తున్నారు.

యాగ్నిక్ అనే నౌకాదళోద్యోగి నానావతికి ఆహూజా పరిచయం కలిగించాడు. నానావతి దంపతులు 1958 జూలై, ఆగస్టు మాసాలలో ఆహూజా ఇంటికి చాలాసార్లు స్నేహితురాళ్ళతో వెళ్ళారు.

భాగ్యవశాత్ సదనిలో వున్న వుద్యోగి అయినందున నానావతి చాలా గోజుల పాటు, పెల్లాం బిడ్డలకు దూరంగా, తన నౌకలో ప్రయాణాలు చేస్తూవుండవలసి వుంటుంది. 1956 లో 6 నెలలు పాటు ఈయన అట్లా సర్కిటుకు వెళ్లాడు. ఆ సమయంలో ఈయన భార్య ఆహూజా తోజటువుతో కాలక్షేపం చేసేందుకు వారింటికి అప్పుడప్పుడు వెళ్లటం తటస్థించింది. అప్పుడే ఆహూజాతో ఆవిడకు సంబంధం ఏర్పడినట్లు కనిపిస్తుంది.

నానావతి మొన్న ఏప్రిల్ 18 న సర్కిటునుంచి బొంబాయి తిరిగి వచ్చాడు. పదిరోజులు ఈయన పెటాడు. ఆ ప్రాంతాలలో (ఈయన తిరిగి రావటానికి ముందు) సిల్వియా ఏదో పుతిరం వ్రాసినట్లు కనబడుతుంది. ఈ ఉత్తరవచ్చి నెలవు తీసికొన్న తర్వాత ఆ మొదటి రోజులలో, సిల్వియాలో ఒక విధమైన ముభావం ఈయకు గోచరించింది. ఏమిటా ఇది అని అనిపించివుండటం సహజం. కారణ మేమిటని అడిగినా అడిగినాడు. కాని అసలు కారణం తెలియలేదు. ఏప్రిల్ 27 న మధ్యాహ్నం భోజనాలయిన తర్వాత నానావతి ఈ సంగతి ఏమిటో తేల్చి వేసుకోవాలనుకున్నాడు. మొదట సిల్వియా ఏమీ చెప్పలేదు. కాని కొంత తరిచినమీదట జవాబు పొందగలిగాడు. తన మనస్సు (అనురాగం) ఇంకొకరి మీదికి మరిందట్లు ఆమె చెప్పిందట.

'ఆహూజాయే' నా అని ఈయన అనగా, 'అవును' అని ఆమె అన్నదట. తాను (భర్తపట్ల) నిజాయితీగా వుండలేకపోయినట్లు ఆమె ఒప్పుకొన్నది. నానావతి అది విని నిశ్చేష్టుడు కావటం సహజం. పిమ్మట భార్యాబిడ్డలను తనిని మాకు తీసుకువెళ్లటం ఆహూజాను హత్య చేయటం జరిగాయి.

ప్రాసిక్యూషన్ వారు 17 మంది సాక్షులను విచారించనున్నట్లు తెలిపారు. ఇవ్వాళ ఇద్దరు సాక్షులను విచారించారు. అంతటితో విచారణ వాయిదా పడింది.

భారతప్రధాని శ్రీనెహ్రూ ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్‌లలో ఎనిమిదిరోజులు పర్యటించి 23 వ తేదీన న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు. పాం విమానాశ్రయంలో ప్రముఖుల అభినందనలు స్వీకరించిన పిమ్మట శ్రీమతి ఇందిరాగాంధీతో కలసి ప్రధాని తమధి వసానికి వెళ్లుతున్న చిత్రం.

గాంధీ జయంతికి కబేళాల మూసివేత

హైదరాబాద్ కార్పరేషన్ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 24: అక్టోబరు 2 వ తేదీ గాంధీజయంతి నాడు తమ అధికారప్రాంతంలోకబేళాలను, చిల్లరమాంసం కొట్టాలను మూసివేయించాలని హైదరాబాదు కార్పరేషన్ నిశ్చయించింది. ఈ నిర్ణయాన్ని పుల్లంఘించిన వారిపై తీవ్రచర్య తీసుకొనబడుతుందని కార్పరేషన్ ప్రకటించింది.

ఒరిస్సాలో గణ తంత్ర సభ్యుని రాజీనామా

భువనేశ్వర్, సెప్టెంబరు 23: ఒరిస్సా శాసన సభలో గణతంత్ర పరిషత్ సభ్యుడు శ్రీ పురుషోత్తం పాండా గణ తంత్ర పరిషత్తునుంచి, శాసన సభలోని పరిషత్ పక్షంనుంచి రాజీనామా చేసినట్లు నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

మానవ నిర్మిత మహాసరస్సు నిర్మాణానుభవాలు

గ్రంథస్థం చేయడానికి నిర్వహణమండలి ఏర్పాట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 23: నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంద్వారా లభించిన సాంకేతిక అనుభవముల చరిత్రను రచించుటకుగాను ప్రత్యేక పిబ్బందిని నియమించాలని నాగార్జున సాగర్ నిర్వహణమండలి నిశ్చయించింది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతనను నిన్న జరిగిన సమావేశంలో నాగార్జున సాగర్ స్పెషల్ కలెక్టరు కార్యాలయమును సాధ్యమైనంతి త్వరలో హైదరాబాద్ నుండి డాము నిర్మాణస్థలముకు మార్చాలని నిశ్చయించారు.

నాగార్జున సాగర్ డామువద్ద కృష్ణకు ఎడమవైపున ఏలేశ్వరం దగ్గర వున్న చారిత్రకమైన పురావస్తు సంపదను త్రివ్వి. భద్రపరచే బాధ్యతను స్వీకరించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాలని కూడా నాగార్జున సాగర్ నిర్వహణమండలి నిశ్చయించాలి.

నదిపరివాయరు నిర్మాణం పూర్తిఅయి ఈ ప్రాంతం అంతా మునిగిపోయేలోగా ప్రత్యేకంగా నిర్మించే ప్రదర్శనశాలలో భద్రపరచే నిమిత్తం కుడివైపున ప్రాచీన శిథిలాల త్రివ్వకం జరుగుతోంది. ఈ త్రివ్వకాలఫలితంగా ఆంధ్రుల చరిత్ర అందులో ప్రధానంగా ఇక్ష్వాకుల రాజుల చరిత్ర వెలుగులోకి రానున్నదని భావిస్తున్నారు.

కృష్ణానది ఎడమవైపు త్రివ్వకాల క్రింద రాష్ట్ర పురావస్తుశాఖవారు ఇంతి వరకు రు 60,000 లు ఖర్చుపెట్టి వున్నారు.

వేతనసంఘం సిఫార్సులు

తంతి తపాల ఉద్యోగులకు

డా. సుబ్బరాయన్ హామీ

కోయంబటూర్, సెప్టెంబరు 23: తంతి తపాలా ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులకు అంటిపెట్టుకొని ఉంటుందని, తమ సమస్యన్ని వెంటనే పరిశీలిస్తానని రవాణా తంతి తపాలాశాఖ మంత్రి డాక్టర్. పి. సుబ్బరాయన్ నేడిక్కడ తెలియజేశారు.

బెంగాల్ లో రాయ్ మంత్రివర్గం

ప్రతిపక్షాల అవిశ్వాసతీర్మానాల చర్చకు అనుమతి

కలకత్తా, సెప్టెంబరు 23: పశ్చిమ బెంగాల్ శాసనసభ, సభాకార్యక్రమ నిబంధనల పాటింపును గురించి దాదాపు 45 నిముషాలు వాదోపవాదాల తరువాత, రాష్ట్రమంత్రివర్గంమీద రెండు అవిశ్వాసతీర్మానాలు ప్రతిపక్షాలు ప్రతిపాదించడానికి అనుమతి నిచ్చింది. వాని మీద చర్చకు తేదిని తాను తరువాత నిర్ణయించగలనని ఉపసభాధ్యక్షుడు శ్రీ అశుతోష్ మల్లిక్ ప్రకటించాడు.

ఈ అవిశ్వాస తీర్మానాలలో ఒకటి ప్రజాసోషలిస్టులది. రెండవది కమ్యూనిస్టులు, ఫార్వర్డ్ బ్లాకువారు, రివల్యూషనరీ సోషలిస్టులు, స్వతంత్రులు కలసి ఉమ్మడిగా ప్రతిపాదించింది. ఈతీర్మానాలు సభలో చదివినప్పుడు గాని, వీని ప్రతిపాదనకు అనుమతి నిచ్చినపుడు గాని ప్రజాసోషలిస్టు నాయకుడు డాక్టర్ పి. సి. ఘోష్ సభలో లేడు.

ఈ తీర్మానాల ప్రతిపాదనకు కౌవలసిన కనీసపువోట్లు సభలో వచ్చాయి. ప్రతిపక్షాల సభ్యులందరూ, స్వతంత్రులు కూడా వీనికి అనుకూలంగా వోటు చేశారు.

నేటినుంచి ప్రారంభమైన శాసన పరిషత్తులో చర్చకువచ్చిన 15 విరామ తీర్మానాలను అధ్యక్షుడు డాక్టర్ ఎస్. కె. ఘటర్జీ దాఖలు చేసుకొన్నారు. ఇందులో తొమ్మిది ఆహారసమస్యకు, వరదలకు సంబంధించినవిగా వున్నాయి. ఇవి శుక్రవారం చర్చకువస్తాయి. పోగా మిగిలిన ఆరు మంత్రివర్గంమీద అవిశ్వాసం ప్రకటిస్తున్నవి. వీనిచర్చకు తేదీ నిర్ణయం జరగలేదు.

రేషనింగ్

సగం జనాభాకు పైగా వర్తింపు

కలకత్తా, సెప్టెంబరు 23: రాష్ట్రంలోని మొత్తం జనాభాలో సగంపై చిలుకు కు రేషనింగ్ వర్తింపజేసినట్లు పశ్చిమ బెంగాల్ ఆహారశాఖ మంత్రి శ్రీ బి. సి. సేన్ నేడు శాసనసభలో చెప్పారు. రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలమూలంగా ఆకలిబాధకు ఒక్కరు కూడా మరణించి ఉండలేదని వీరు అన్నారు.

ప్రజల పూర్తి అవసరాలకు చాలినంత ధాన్యం తమవద్ద లేనట్లు ప్రభుత్వం భావించిన కారణంగా ఆహార ధాన్యాల సరఫరాపై విధించినకంట్రోలును ఉపసంహరించామని రాష్ట్రంలో ఆహార పరిస్థితిపై శాసనసభలో రెండు గోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆహారమంత్రి వివరం చేశారు.

రసజ్ఞుల హృదయాల్లో నిలిచే రచనలే కవిత్వం

కాకినాడలో సాహిత్యగోష్ఠి:

కాకినాడ, సెప్టెంబరు 21: "కాగితం పూవులాంటి రచనలకేం వస్తున్నాయి. అవన్నీ నిలవకపోవచ్చు; రసజ్ఞుల హృదయాలలో నిలిచిపోయే రచనలే కవిత్వం" అని శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి నిన్న ఒక సాహిత్యగోష్ఠిలో అన్నారు.

"ఫ్రెండ్స్ ఫోరమ్" ఆధ్వర్యాన నిన్న సాయంత్రం పురమందిరంలో ఒక సాహిత్యసభ జరిగింది. సభకు శ్రీ యం. వి. శాస్త్రి అధ్యక్షత వహించారు. "కవిత్వ తత్త్వము" అనే విషయాన్ని గురించి శ్రీయుతులు కల్లూరి వీరభద్రశాస్త్రి, కలిదిండి నరసింహరాజు, కాకిదండి గోపాలకృష్ణశాస్త్రి, శశాంక, తదితర ప్రముఖులు ఉపన్యసించారు. ప్రాచీన, నవ్య కవిత్వాలను సాహిత్యాన్ని సమీక్ష చేస్తూ, శ్రీ శశాంక ఇలా అన్నారు:

"భావంతో పాము కరిడీలు చేయుకపోయినా, ఛందోబద్ధం కాకపోయినా, రసపుష్టికలిగి ఎటువంటి గద్య రచనలు వేటికాలపు కవులవి ఉన్నాయి. గద్య పద్యం అనే కొత్త పోకడలో, శ్రీ శ్రీ చలం పద్మరాజు, జానకిరామ్ మొదలైన ప్రముఖులు నవ్యసాహిత్యానికి ఒక పన్నె తెచ్చారు. కవిత్వం, ఏవాడో నిర్మయనుయిన నియమాలకు కట్టుబడిపోయి ఉండగు. ఉత్తేజ మయినటువంటి భావ స్వాతంత్ర్యం, ప్రస్ఫుటం కావడానికి రీతి లేదే నిర్మయించుకుంటుంది."

సభ ముగింపుచేస్తూ, అధ్యక్షుడు శ్రీ యం. వి. శాస్త్రి ఇలా అన్నారు.

"కవుల మనస్తత్వానికి కవిత్వతత్వానికి సంబంధం ఉంటుందనేమో! నాకు తోస్తుంది. కవిత్వాన్ని పోషించే సంస్కారం రసజ్ఞతకలిగిన పాఠకులాంటి ప్రభువులు అంతరించారు. ఈ నాడు అధికారం కలిగినవారిని ఆశ్రయించాల్సి వస్తోంది. కవులే ఆశ్రితులుగా మారినవాడు కవిత్వానికి, సాహిత్యానికి చేటే కేమో!" (స్వ. వి.)

క్రొత్తది!

పామాలివ్ కోకోనట్ ఆయిల్ షాంపూ

పొడుగైన శిరోజములకు ఆదర్శమైనది!

పామాలివ్ కోకోనట్ ఆయిల్ షాంపూ శ్రేష్ఠమైన కొబ్బరి నూనెతో ప్రసిద్ధిచెందిన పామాలివ్ షాంపూ పద్ధతిలో తయారు చేయబడినది. దానియొక్క సమృద్ధియగు శ్రేష్ఠమైన నురగు శిరోజములను...ఆశ్చర్యముగొలిపేటట్టు మరినమును పోగొట్టే మచాసనతో కూడి, చక్కగా ఆరోగ్యవంతమై...మెత్తని పట్టువలెనుంచును!

PS.647

ఇరుసుకందులలో జర్నల్సు అరిగిపోతాయి ఇక్కడ...
మిగతాభాగం గట్టిగాఉండి ఉపయోగపడును.





టివిఎస్ వారిచే ఇవన్నీ బాగు చేయించుకోవచ్చును



టివిఎస్ వారు ఈ అరిగిపోయిన భాగాలను బాగు చేస్తారు. క్రొత్తదానికంటే అతి తక్కువ ఖరీదుకే ప్రతి విభాగానికి మాతన జీవితాన్ని కలిగిస్తారు.



టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేటు లిమిటెడ్, మధురై
బ్రాంచీలు: తిరుచ్చి - తిరునెల్వేలి - పుదుక్కోటై - శేలమ్ - కోవై.

సుందరమ్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు

TVS-671

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ భాద్రపద బ॥ నవమి 1959 సం॥ సెప్టెంబరు 26 శనివారం శు॥ నవమి 22 29 ఆర్ద్రా 7-42 వర్జ్యం 20-40 ల 22-24 కు.

బ॥ దశమి సెప్టెంబరు 27 ఆదివారం ఆ॥ దశమి 28-28 పునర్వసు 9-28 వర్జ్యం 18-3 ల 19-45 కు.

ఆంధ్రపత్రిక

ఒకరులియని మిసంబంధి
నకిపరి యుత్రియిమా తన మనంబున కగు ద
ప్పొలకు నని నీయకునికి
పరాయణము పరమదర పశములు కెల్లన్
(మహాభారతము)

విశ్వావసు సం॥ భాద్రపద బ॥ నవమి

శనివారం

వరదల నిరోధం

గోదావరికి వరదలురావడం, జరగవలసిన విలయం జరగడం పూర్తిఅయింది. ఈ ఏడాదికి ఇక గట్టెక్కినట్లే భావించినప్పటికీ అక్టోబరువరకు కొంత జాగ్రత్త అవసరమే. జూన్ మొదలు అక్టోబరువరకు వరదల కాలమేనని మరువకూడదు.

వరదలు వచ్చిపోగానే జరిగిన నష్టాలు ఎంతో లెక్కవేసుకోవడం పరిపాటి. మొదటి ప్రణాళిక అమలు జరపడం మొదలుపెట్టినప్పటినుంచి ఈ వరదలదెబ్బ లెక్కలోకి రావడం, వచ్చినప్పుడల్లా ఏదో చెయ్యాలి, చేస్తాము అనడం కూడా పరిపాటి అయిపోయింది. 1953 లో నదికి పెద్దవరద వచ్చింది. ఆ తర్వాత ఇంచుమించు ప్రతి ఏడాదీ వరదలు వస్తూనేవున్నవి. ప్రతి సంవత్సరం వాటివల్ల కలిగిన నష్టాన్ని లెక్కవేసుకుంటూనే వున్నాము. అయితే ఈ సంవత్సరం అన్ని సంవత్సరాలకంటే పరిస్థితి తీవ్రంగా తయారైంది. పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అన్నట్లు ఈ ఏడాది ఉభయ గోదావరి జిల్లాలు మూడుసార్లు వరద బీభత్సానికి లోనైనందున తీవ్ర నష్టం ఏర్పడింది. ఎర్రకాల్వ, ఏనమదుర్గకాల్వ, కొల్లేరు పొంగు మొదలైన ప్రమాదాలవల్ల పశ్చిమ గోదావరి, గోదావరిలో వచ్చిన రెండు వరదలవల్ల ఉభయ గోదావరిజిల్లాలు దెబ్బతిన్నవి.

పబ్లిక్ వర్క్స్ మంత్రి ఉజ్జాయింపుగా వేసిన లెక్క ప్రకారం తూర్పుగోదావరిజిల్లాలో 50 వేల ఎకరాల పంటచేలు దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. పశ్చిమ గోదావరి జిల్లాలో 1 లక్షా 25 వేల ఎకరాలకు దెబ్బతగిలింది. అనధికారులు వేస్తున్న లెక్కలకు, ఈ లెక్కలకు ఎక్కడ పొంతనం కుదరడంలేదు. ఒక్క కాకినాడ, రామచంద్రపురం తాలూకాలలోనే 90 వేల ఎకరాలకు దెబ్బతగిలినట్లు తెలియవచ్చింది. ఇంకా అమలాపురం, రాజోలు, మొదలైన తాలూకాలలో ఎన్ని పంట భూములు దెబ్బతిని పోయినవో తెలియదు. నష్టాన్ని ఎవరు ఎంతగా అంచనా వేసినా జరిగిన నష్టం నష్టంగానే ప్రజల జీవితాలలో నిల్చిపోతుంది. ఈ కష్టాన్ని తొలగించడానికి మార్గమేమిటో ఉజ్జాయింపు పద్ధతుల ప్రకారంగాక వాస్తవ పరిస్థితుల దృష్ట్యా పరిశీలించవలసివుంటుంది.

1953 లో వరదలు వచ్చేవరకు ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం కూడా వరద నివారణ కార్యక్రమాల విషయమై చెప్పుకోదగిన శ్రద్ధ వహించలేదు. మొదటిప్రణాళిక చివరిదశలోగాని వరద నివారణ కార్యక్రమం అవసరమనే ఆలోచన ప్రణాళికా కర్తలకు తోచలేదు. ఇక రెండో ప్రణాళికలో ఆసంకల్పం వున్నప్పటికీ కేటాయించిన మొత్తం 60 కోట్లు మాత్రమే. ఇది ఏ మూలకు? దక్షిణదేశంలోని - ముఖ్యంగా ఆంధ్రప్రాంతంలోని నదులకు సంభవించే వరదల నివారణ వ్యవహారాలలో ప్రణాళికా రచయితలుచూపిన బాదాసీన్యం గమనించదగినది. కొన్ని ఆంధ్రప్రాంతాలలో ఏటికేడాదీ వరదల ముప్పు ఉన్నదని ఒప్పుకుంటూ కూడా రాష్ట్రంలో వరదనిరోధానికి అత్యల్పమైన మొత్తాలను కేటాయించడం మొదలు పెట్టారు. ఈ స్వల్ప మొత్తాలు రాష్ట్రప్రభుత్వానికి అనేక చిక్కులు కల్గిస్తున్నవి.

ముఖ్యంగా గోదావరి విషయంలో వరద బాధ తగ్గించడానికి ప్రభుత్వాలు అధికశ్రద్ధ చూపవలసివున్నది. ఎందుచేతనంటే ఈ నది సుక్షేత్రమైన నరిభోములుగుండ ప్రవహిస్తుంటుంది. దీనికి ఏటా వరదవచ్చి పంట నష్టం అయిపోతున్నందువల్ల ఆహార సమస్య జటిలమైపోతున్నది. రైతులకు పెట్టుబడికి పెట్టుబడి, పంటకు పంట నష్టమై ఏ ఏటికాయేడు వారు అప్పులలో మునగానాం తేలానాం అయిపోతున్నారు. ఇటువంటి పరిస్థితిలో అధికోత్పత్తి కార్యక్రమాలలో ఆ రైతులకు ఉత్సాహం కల్గమంటే ఎలా కలుగుతుంది? ఇది ఇతర అధికారులు, ప్రణాళిక సంఘం అందరూ అవశ్యం గుర్తించవలసిన విషయం.

ప్రతి ఏడు ఈవిధంగా గోదావరికి వరదలు వస్తూవున్నా, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పాడైపోతున్న నీటివనర్ల కట్టడాలను బాగుచేయడంకోసమే కొన్ని లక్షల రూపాయలు వ్యయమైపోతున్నా ప్రభుత్వం చూస్తూ వూరుకోవడమే జరుగుతున్నది.

1953 వరదల ఆనంతరం ఈ ఆరు సంవత్సరాలలో గోదావరి వరదనిరోధానికి జరిగిన పనులు ఏమిటి? గట్లు పెంచేపనికూడా సరిగ్గా క్షుణ్ణంగా జరుగుతున్నట్లు కన్పించదు. నిజానికి గట్లను పెంచినంతమాత్రాన చాలదు. అక్కడ గట్లను బాగా ఎత్తు చేయడమేకాకుండా నదిని, ఆ నదిపాయలను లోతు చెయ్యాలి. వరద ప్రవాహానికి అడ్డుతగిలే పనికిమాలిన దిబ్బలను తొలగించివేయాలి. ఈ సందర్భంలో అమెరికాలో మిసిసిపినది వరదల బాధ తట్టుకోడానికి అక్కడివారు ఏమిచేశారో పరిశీలిస్తే మనం ఇక్కడ ఏమిచేయాలో తెలుస్తుంది. పైగా గోదావరి చాలాదూరం కొండప్రాంతాల నుంచి ప్రవహిస్తూ వస్తుంది; కనుక, అడవుల పెంపకం మొదలైన కార్యక్రమాన్ని అధికంచేయాలి. ఇందుకోసం ఎక్కువ ధనం కేటాయించడమేగాక, నిష్ఠతో పనిచేయవలసికూడా వుంటుంది. ఇందుకు ధనం ఎక్కడినుంచి వస్తుందని మీనమేషాలు లెక్కపెట్టే కాలం గడిచిపోయింది. ఎదోవిధంగా డబ్బుపుట్టించుకోవాలి. ఇందుకు వరద ప్రాంతాలలోని రైతుల దగ్గరే అప్పులు తీసుకోవచ్చు; లేదా వరద నివారణ కోసమని ఎకరానికి రెండో, మూడో రూపాయలు ఒకటి రెండు సంవత్సరాలపాటు వసూలు చేయవచ్చు. సమాజ శ్రేయస్కార్యక్రమాలకు కేటాయిస్తున్న మొత్తంలో కొంతభాగం తగ్గించి ఈ వరద నివారణ పథకాలకు ఉపయోగించవచ్చు. భోజనం లేనిదే శ్రేయస్సు లేదు

బొంబాయి రాష్ట్ర విభజన సమస్యలు

ఎ. ఐ. సి. సి. లో చర్చకు

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గం నేటి సమావేశంలో బొంబాయి రాష్ట్రాన్ని రెండు భాషారాష్ట్రాలుగా విభజించడాన్నిగురించి స్థూలంగా చర్చించి, ఈ వారం చివరలో చండీఘర్‌లో జరగనున్న కాంగ్రెస్ సర్వసభ్యసమావేశంలో ఈ సమస్యను చర్చకు పెట్టాలని నిర్ణయించింది.

అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి బొంబాయిలోని ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీల ప్రతినిధులతోను, తదితరులతోను తానుజరిపిన చర్చల సారాంశాన్ని కార్యవర్గసభ్యులకు వివరించింది. ఈ విషయంలో ఆమె ఇంకా సమాలోచనలు జరపగలదట.

కార్యవరం దున్నలు మూడుగంటలు జరిగిన పిమ్మట కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ విలేఖరులతో మాట్లాడుతూ చండీఘర్ సమావేశంలో బొంబాయి సమస్యపై తుదినిర్ణయాన్ని పార్లమెంటు, ప్రభుత్వంమాత్రమే చేయగలదని శ్రీ సాదిక్ ఆలీ వివరిస్తూ కాంగ్రెసువాదులు తమ అభిప్రాయాలు ప్రకటించడానికి అవకాశమివ్వాలనే ఉద్దేశ్యంతోనే చండీఘర్ సమావేశంలో దీనిని చర్చకు పెట్టాలన్నారన్నారు.

బొంబాయిరాష్ట్ర విభజనసమస్యపై కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తుదినిర్ణయం ఇక తిప్పనిసరి కోగలదని అభిజ్ఞవర్గాలు చెబుతున్నాయి. బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ దేవన్ నేటి కార్యవర్గి సమావేశంలో పాల్గొన్నారు. ఆహోమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కూడా హాజరైనారు.

బొంబాయి విభజన సమస్యలను స్థూలంగా మాత్రమే కార్యవర్గం చర్చించినది, వివరాలలోకి పోవడానికి ముందు సర్వసభ్య సమావేశం ఖరారునిని తెలుసుకోదలచిందని శ్రీ సాదిక్ ఆలీ విలేఖరులకు చెప్పడంతారు.

విదర్భవాదుల విజ్ఞప్తి

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం పూర్తికాగానే నాగపిదర్భ ఆందోళన సమితి రాయబారవర్గంవారు ఏడుగురు సభ్యులతో కాంగ్రెస్ అధ్యక్షురాలిని కలుసుకొని, విదర్భకు విడిగా రాష్ట్రం కోరుతూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఈ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ టి. జి. దేశ్‌ముఖ్ విలేఖరులతో మాట్లాడుతూ, బొంబాయి సమస్యపై కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎలాంటి తుదినిర్ణయం చేయలేదని, ముందుగా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోదలుస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షురాలు తమకు చెప్పిందన్నారు. ఈ ప్రతినిధివర్గంవారు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీమతి సుచేతా కృపలానీని కూడా కలుసుకున్నారు. ఈ సమస్యపై ప్రజాభిప్రాయం తెలుసుకొనడానికి అవసరమైతే ఒక ఉపసంఘాన్ని అధిష్ఠానవర్గం నియమించగలదని ఆమె యీ ప్రతినిధివర్గానికి చెప్పిందటకూడా.

దేవాలయం తగాదాలో కొట్లాట

మధ్యవర్తికి గాయాలు: ఇద్దరి నిర్బంధం

హైదరాబాద్, సెప్టెంబరు 24:— కామాటిపురానివాసి రామచందర్ అనే వానిని గతివారాంతంలో ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. దేవాలయం తగాదాలో మధ్య కలుగచేసుకున్నందుకు రామచందర్‌కు గాయాలు తగిలాయి.

కామాటిపురం పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రాజులు వెంటనే, దర్యాప్తుకు లోబడి, సర్వారీలాల్, వానికుమారుడు రాజాలాల్‌లను నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఒక దేవాలయం విషయంలో ఈ తండ్రి, కొడుకు రంగుబాయి అనే ఆమెతో తగాదాపడి ఆమెపై చేయి చేసుకున్నట్లు, రామచందర్ అడ్డం వెళ్ళగా వారితో రాజాలాల్ అతనిని గాయపరచినట్లు పోలీసువర్గాలద్వారా తెలుస్తోంది.

కాంగ్రెసు ఎన్నికల్లో కొట్లాట

15 మందికి గాయాలు: పోలీసుకేసు నమోదు

హైదరాబాద్, సెప్టెంబరు 24:— అదిలాబాద్ జిల్లా, బెల్లంపల్లి పట్టణంలో మండల కాంగ్రెసు ఎన్నికల సందర్భమున రెండువర్గాల మధ్య కొట్లాట జరిగినట్లు, తత్ఫలితంగా 15 మందికి దెబ్బలు తగినట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పరిస్థితి అదుపులోకి వచ్చేందుకు పోలీసులు రంగంలోనికి దిగవలసివచ్చింది. ఇరువర్గాలపైన కేసులను నమోదుచేశారు. ప్రస్తుతం జిల్లా పోలీసు సూపరింటెండెంటు బెల్లంపల్లిలో మకాం చేస్తున్నారు.

చంద్రగోళానికి రాకెట్

అమెరికాయత్నం విఫలం

కేప్ కెనవేరల్ (ఫ్లారిడా), సెప్టెంబరు 24: 'అట్లాస్-ఏబుల్' రాకెట్‌ను చంద్రగోళానికి ప్రయోగించాలని అమెరికా సంకల్పించినది. దానిని ఇక్కడి కేంద్రంలో పరీక్షిస్తూఉండగా అది ఈవేళ నేలమీదనే పేలిపోయినది.

ఈ సంఘటన మూలంగా అమెరికా ప్రభుత్వం తన అంతరిక్ష పరిశోధన కార్యక్రమాన్ని పునఃపరిశీలించవలసివస్తుంది.

సకాలంలో శుక్రగ్రహానికి అంతరిక్షయాన శకటంపంపే ప్రయత్నం కూడా దీనిమూలంగా విరమించుకోవడం జరుగవచ్చు.

అంతరిక్ష పరిశోధన కార్యక్రమం పునఃపరిశీలించడం జరుగుతుందని, చంద్రగోళానికి రాకెట్ ప్రయోగించే ప్రయత్నం తిరిగి జరుగుతుందని, అయితే ఆక్టోబరులో జరగక పోవచ్చునని అమెరికా అంతరిక్ష పరిశోధన వ్యవస్థ ప్రతినిధి ఈవేళ వాషింగ్టన్‌లో ప్రకటించారు.

ఆంధ్రలో నెహ్రూ పర్యటన

10-న వరంగల్లు రాక

హైదరాబాద్, సెప్టెంబరు 24: వచ్చేనెల ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పర్యటనకు కార్యక్రమం నిర్ణయమైంది.

ఈ కార్యక్రమం ప్రకారం ప్రధాన మంత్రి అక్టోబరు 10 తేదీన వరంగల్లు వచ్చి అక్కడి కేంద్ర ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు. భోజనానంతరం విశాఖపట్నంలో హైదరాబాద్ వెడతారు. ఆసాయంత్రం అక్కడి నైజాం కళాశాల మైదానంలో బహిరంగసభలో మాట్లాడుతారు.

అక్టోబరు 11 వ తేదీన సహబూబ్ నగర్ జిల్లా పాడీ నగరి వెళ్ళి అక్కడి ప్రజలచే ఎన్నుకోబడే ప్రథమ పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం జరుపుతారు. అభివృద్ధినుండలి ఉద్యోగులు, అనధికార ప్రముఖుల సభలో ప్రసంగించి కృష్ణదేవరాయ పాలీటెక్నిక్‌కు ప్రారంభోత్సవం జరపడానికి వనపర్తి వెళ్ళి సాయంత్రానికి హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

12 వ తేదీన విమానంలో ఇక్కడికి వందమైళ్ళదూరంలోవున్న నాగార్జున సాగర్‌కు వెళ్ళి డాము, కాలవల నిర్మాణమును, పురోగతి స్థితిలోను పరిశీలిస్తారు. మధ్యాహ్నం విజయవాడకు విమానంలో బయలుదేరుముందు ప్రాజక్టు కార్మిక సభలో ఉపన్యసిస్తారు. విజయవాడలో ప్రధానమంత్రి కాంగ్రెసు కార్యకర్తల సభలోను బహిరంగసభలోను మాట్లాడుతారు.

ఆ మరునాడు (అక్టోబరు 13) న శ్రీ నెహ్రూ ప్రత్యేక రైలో తిరుపతి వెడతారు. దారిలో ఉదయం 8 గంటలకు చీరాల సమీపాన నూలుమిల్లుకు శంకుస్థాపన చేస్తారు. నెల్లూరులో బహిరంగసభలో మాట్లాడుతారు.

తిరుపతిలో ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపనచేసి, తిరుపతి తిరుమల దేవస్థానంవారు నిర్వహిస్తున్న శిరణాయులను దర్శిస్తారు. ఆరాత్రే రేణిగుంటనుండి మద్రాసుకు బయలుదేరుతారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ గ్రంథాలయ వార్షికోత్సవం

గుంటూరు, సెప్టెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ గ్రంథాలయం వార్షికోత్సవం వైభవంగా నరిపేందుకు ఒక సంఘాన్ని క్రింటటిబుధవారంజరిగిన పురప్రముఖుల సమావేశంలో ఏర్పాటుచేశారు

అధ్యక్షులు: శ్రీ దేశిరాజు హనుమంతరావు, ఉపాధ్యక్షులు: జి. వి. పున్నయ్యశాస్త్రి, కె. నరసింగరావు, జె. నమ్మాళ్వారుగారలు. ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. బసివిరెడ్డి, ఇతర కార్యదర్శులు: పి. మృత్యుంజయరావు, వి. సుబ్రహ్మణ్యంగారలు, కోశాధికారి: శ్రీ యస్. ఆర్. అవధాని.

ఆర్థిక ఉపసంఘం శ్రీయుతులు దేశిరాజు హనుమంతరావు, జి. వి. పున్నయ్యశాస్త్రి, కె. బసివిరెడ్డి, పి. మృత్యుంజయరావు, జి. పుల్లారావు గారలు.

ఈసారి పశుగణాభివృద్ధికి ఎక్కువ డబ్బు కేటాయింపు

కేంద్ర మంత్రి శ్రీ కృష్ణప్ప సూచన: ప్రాంతీయ ప్రదర్శన ప్రారంభోత్సవం

మద్రాసు, సెప్టెంబర్ 4: వ్యవసాయానికి పునాదిఅయిన పశుగణాభివృద్ధికి మొదటి ప్రణాళికలోను ద్వితీయ ప్రణాళికలోను తగినంత ప్రాధాన్యం లభించలేదని కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప చెప్పారు.

ఇవ్వాళ తెనాలిపేటలో ప్రాంతీయ పశు ప్రదర్శన ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ తృతీయ ప్రణాళికలో పశుసంపద అభివృద్ధికి అధిక మొత్తం కేటాయించదలచివట్లు సూచించారు.

ప్రదర్శనమును ప్రారంభించ బలసిందిగా మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ భక్తవత్సలంను కోరుతూ శ్రీ కృష్ణప్ప ఇంకా ఇలా అన్నారు:

"పాశ్చాత్యదేశాలలోవలె గాక మన దేశంలో పశువుల పాడి, పంటలకు పాడుకుంటాము. వ్యవసాయానికి ప్రధానమైన పశుసంపద అభివృద్ధికి ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో తగినంత ప్రాధాన్యం ఇవ్వటం జరుగలేదు. తృతీయ ప్రణాళికలో వ్యవసాయానికి కేటాయించిన మొత్తం రు 150 కోట్లలో 20% పశువుల అభివృద్ధికి కేటాయించ దలచాం నవీన పెంపకం పద్ధతులద్వారా పశువులుగోజుకు పాలు గైడుపళ్ళపాలు ఇచ్చేటట్టు చేయటం అవాస్తవం కాగలదు."

ప్రదర్శనమునకు ప్రారంభోత్సవం జరిపి శ్రీ భక్తవత్సలం ఇలా చెప్పారు: అఖిలభారతస్థాయితో పోలిస్తే మద్రాసులో పశుసంపద తక్కువగా వుంది. అంతేగాక కంగాయం జాతిని మినహాయిస్తే ప్రత్యేక పశుజాతి ఏమీ లేదు. ఈ రాష్ట్రంలో పాలదిగుబడి పాలవాడకం కూడా తక్కువగానే వుంది. ఇల్లాంటి ప్రదర్శనలు పశుసంపద అభివృద్ధికి బాగా ఉపయోగిస్తాయి."

జాతీయ పశుసంపద సంఘం కార్యవర్గం అధ్యక్షుడు శ్రీ యల్. సహాయ్ వందనము లర్పించారు.

పశుప్రదర్శనంలో ఆంధ్రప్రదేశ్ పశువులు

మద్రాసు, సెప్టెంబరు 25: నిన్న తెనాలిపేట కొంగ్రెసు మైదానంలో ప్రారంభమైన దక్షిణాది పశుప్రదర్శనంలో దేశంలోని పశుసంపదకు, పశుజాతికి సంబంధించిన వివరాలను తెలుసుకొనవచ్చును.

ఈ పశుప్రదర్శనంతో పాటు పక్షుల ప్రదర్శనం 27-వ తేదీనుండి ప్రారంభమౌతుంది. ప్రదర్శనానంతరం ఉత్తమ పశువులకు 200 నగదు బహుమతులు, కప్పులు, ట్రోఫీలు పంచిపెడతారు.

ఈ బహుమతి ప్రదానోత్సవమునకు 30-వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

జాతీయ పశుగణాభివృద్ధి సంఘం వారు ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనంలో 500 పశువులు వున్నాయి.

ఈ పశువులలో 1959 లో న్యూఢిల్లీ ప్రదర్శనంలో ప్రథమబహుమతి పొందిన చింతలదీవి ప్రభుత్వ కమతంలోని ఒంగోలుజాతి ఎద్దు "గసుడు" ఉంది. ఈ ఎద్దుకు బ్రజిలియన్‌లు రు 30 వేలు ఇస్తామన్నారుకాని తీసుకోనలేదు.

బెంగుళూరులో 1959 సంవత్సరానికి దక్షిణప్రాంత ఛాంపియన్‌గా ఎన్నికైన కరవది. వాస్తవ్యులు శ్రీ పోలవరపు హనుమయ్యగారి ఎద్దు, 1958 లో ఢిల్లీలోనూ, 1959 లో బెంగుళూరులోను అఖిల భారత పశుప్రదర్శనలలో బహుమతులు పొందిన ఒంగోలుజాతి ఆవులు, దూడలు కూడా వున్నాయి.

లావోస్ పరిణామం

బాంకాక్, సెప్టెం 24: ఆగ్నేయ ఆసియా ఒడంబడిక, రాజ్యాల విలిటరీ సలహాదారుల రెండురోజుల సమావేశానంతరం, లావోస్‌లో భవిష్యత్తులో సంభవించగల పరిణామాలదృష్ట్యా సైనికంగా రక్షణనిమిత్తం అనువైన పథకాలను సిద్ధంగా వుంచుకోవాలన్న ప్రకటన జరిగడంతో నేటిరాత్రి సమాప్తమైనాయి.

రహస్యంగా జరిగిన ఈ సమాలోచనల అనంతరం జరిగిన ఈ ప్రకటనలో "కమ్యూనిస్టుల ప్రేరణతో లావోస్ స్వాతంత్ర్యానికి కలిగిన ప్రమాదాన్ని గుర్తించినట్లు" వివరించారు. ఆగ్నేయ ఆసియా ఒడంబడికలోని రాజ్యాలకు చెందిన ప్రాంతాల రక్షణకు, భద్రతకు ఉద్దేశించిన సైనిక పథకాలను వుపక్రమించి, కొత్తగూడంలో సిద్ధంగా వుంచుకున్నారని, వీనికితగిన సమర్థతు లివ్వగల శక్తి తనకు కలదని విశ్వాసాన్నికూడా వ్యక్తం చేసుకున్నారని ఈ ప్రకటనలో ఉంది.

ప్రభుత్వంపై కుట్ర: 9 మంది పై ఆరోపణ

పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం విచారణ

కరాచీ, సెప్టెంబరు24: ప్రభుత్వంపై ప్రజలకు ద్వేషం కలిగించేవిధంగా కరపత్రాలు అచ్చువేసి, పంచిపెట్టిందడానికి కుట్రపన్నారని, పాకిస్తాన్ సివిల్ సర్వీస్‌కు చెందిన మాజీ సీనియర్ ఉద్యోగి శ్రీఅఫ్‌తాబ్ అహమ్మద్ ఖాన్ పైనా, మరో 8 మంది పైనా ఒక సైనిక న్యాయస్థానంలో ఈవేళ నేరారోపణ జరిగింది.

ఈ తొమ్మండుమందిని ఆగస్టు 14 వ తేదీన అరెస్టుచేశారు.

శ్రీ అఫ్‌తాబ్ ఖాన్‌తో పాటు అరెస్టు అయిన ఎనిమిదిమందిలో మాజీ ముస్లిమ్‌లీగ్ నాయకుడు శ్రీ సయ్యదీ ఆలీ కోసగీ, మాజీ అవామీ లీగ్ నాయకుడు శ్రీ ఖాతిర్ ఆలీఖాన్, ఆహారశాఖకు చెందిన ఉద్యోగులు శ్రీయుతులు ఎం. ఎ. లతీఫ్, మహమ్మద్ బషీర్, ప్రముఖ వ్యాపారస్థుడు శ్రీ సుల్తాన్ అహమ్మద్ ఖాన్ (అఫ్‌తాబ్‌ఖాన్ పోదరుడు) ఉన్నారు.

ఈ సందర్భంలో కరాచీ నేర పరిశోధనశాఖ అధికారులు 10 మందిని అరెస్టుచేశారు. వీరిలో ఒకరు ఇప్పటికు తిరస్కారిగా మారాడు.

శ్రీ అఫ్‌తాబ్‌ఖాన్, మాజీ ప్రధాన మంత్రి శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీకి అంతరంగిక కార్యదర్శిగా పనిచేశారు. కొన్ని అవినీతి నేరాల సందర్భంలో ఈయనపై గత జూన్ నెలలో విచారణ జరిగింది.

ముద్దాయిలందరిపైనా వివిధ సైనిక శాసనాలక్రింద పాకిస్తాన్ శిక్షాస్మృతి 120 సెక్షన్ క్రింద కుట్రఆరోపణలు జరిగాయి. సైనిక శాసనాలక్రింద 14 సంవత్సరాలవరకు కఠిన శిక్ష విధించే అవకాశం ఉన్నది.

జూలై 15-20 తేదీల మధ్య శ్రీ అఫ్‌తాబ్ ఖాన్, ఆయన సోదరుడు శ్రీ సుల్తాన్ అహమ్మద్ ఖాన్, మరో ఇద్దరు సమావేశమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక కరపత్రం అచ్చువేసి, పంచిపెట్టాలని కుట్రపన్నారని నేరారోపకుల వాదం. "దశమాత" కుమారి ఫతేమా, ప్రస్తుత ప్రభుత్వం పూనిస్తున్న అత్యాచారాలను సహించలేక దేశంనుంచి నళ్ళిపోవాలని నిశ్చయించుకున్నట్లు ఈ కరపత్రంలో ఉన్నట్లు కూడా వీరు తెల్పారు.

సింహళ ప్రధానిపై రివాల్వర్ కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

సేవలు సమాయత్తమై వుండాలని కూడా గవర్నర్ జనరల్ ప్రకటించారు.

'అవసరపరిస్థితి' ఏర్పడినట్లు ప్రకటించటం ముందుజాగ్రత్తగా తీసుకున్నచర్యేనని, పూర్వాధికారులు ప్రభుత్వం మామూలుగా పాలనలోనే ఉంటుందనీ అధికారవర్గాలవారు అన్నారు.

నగరమంతటా విచారణ

ప్రధానిపై హత్యాప్రయత్నం జరిగిందన్న వార్త తెలియటంతోటే ప్రతిచోట తాజావార్తలతో ప్రత్యేక అనుబంధాలు ప్రచురించాయి. దానితో నగరమంతటా విచారణ, ఆందోళనా అలుముకొన్నాయి. ఏ సంగుమొగను చూచినా ప్రజలు గుంపులు గుంపులుగా చేరి ఆగుర్దాగా, ఆతృతతో వార్తలు చదవటంకనిపించింది.

పార్లమెంటులో ప్రార్థన

ప్రజా ప్రతినిధులసభ మామూలుగా 10 గంటలకు సమావేశమై 12 గంటలకు భోజనాలకు లేచింది. ఈ సంఘటన ప్రస్తక్తి ఏమీ రాలేదు.

కొని సభ మధ్యాహ్నం మళ్ళీ సమావేశమైనప్పుడు, సభాధ్యక్షుడు ఈ ఉదంతాన్ని సభవారికి తెలియార్చి ప్రభుత్వ పక్షసూచనలూ, ప్రతిపక్షసూచనలూకూడా ప్రధానిశీఘ్ర మే కోలుకోవాలని "ప్రార్థన" చేశారు.

అన్నిపక్షాలవారూ రాజకీయాలలో ఇట్టి దారుణాలను ఖండిస్తూ హెచ్చరించారు.

ఢిల్లీలో విభ్రాంతి

శ్రీలంక ప్రధానిపై హత్యాప్రయత్నం జరిగిందన్న సమాచారం ఢిల్లీలో విభ్రాంతి కలిగించింది.

ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో వుండగా ఈ వార్త ఇక్కడకు అందింది. ఈ సంగతిని ఆయనకు వెంటనే తెలియజేశారు.

గరిష్ఠ భూవసతి

హైదరాబాద్, సెప్టెం 24: నవంబరు ఆఖరునగాని డిసెంబరు మొదట్లోగాని జరిగే శాసనసభా సమావేశంలో భూవసతి గరిష్ఠ పరిమితి బిల్లు, జిల్లా మునిసిపాలిటీలు, పంచాయతీ చట్టముల సమన్వయం బిల్లు చర్చకు రావచ్చని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఈ సమావేశంలో ఆంధ్ర ప్రాంతానికి హైదరాబాద్ గృహవసతి కుండలి చట్టమునుకూడా వర్తింపజేయవచ్చును.

భూవసతి గరిష్ఠ పరిమితిబిల్లు జాయింటు సెలెక్టు కమిటీ పరిశీలనలో వుంది. ఈ సంఘం ప్రస్తుతం రాష్ట్రంలో పర్యటించి సాక్ష్యం సేకరిస్తున్నారు. శాసనసభ సమావేశమయ్యేలోగా వీరి నివేదిక అందవచ్చునుకుంటున్నారు.

హైదరాబాద్, సెప్టెం 25: 1959 సం॥ పు భూమి అర్జన (ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ, సవరణ) చట్టం శిక్షన్ ఒకటి తప్ప మిగిలిన మరితులన్ని అక్టోబరు 15 నుండి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. ఒకటవ శిక్షన్ ఇదివరకే అమల్లోకి వచ్చింది.

1960 ఫిబ్రవరి మొదటి వారంలో కేరళ ఎన్నికలు

డిసెంబరు 10కి కొత్తవోటర్లజాబితా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: కేరళలో ఎన్నికలు, 1960 ఫిబ్రవరి మొదటివారంలో జరుగుతాయని భావిస్తున్నట్లు ఎన్నికల సంఘం సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది. పోలింగు, రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజునే జరుగుతుంది. రాష్ట్రపతి, ఎన్నికల సంఘంతో సంప్రదించి, ఈ తేదీని తరువాత నిర్ణయిస్తారు.

షెడ్యూల్డ్ జాతులకు ప్రత్యేక స్థానాల కేటాయింపు పద్ధతిని 1940 జనవరి 26 తరువాత కూడా పొడిగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ డిశంబరి వాటికి రాజ్యాంగాన్ని పదిరిందటంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై కేరళ ఎన్నికలతేదీ నిర్ణయం ఆధారపడి ఉంటుందని ఈవర్గాల వారు భావిస్తున్నారు.

ఇదివరకు పరిచేయబడిన వోటర్ల జాబితాను డిశంబర్ 10 వ తేదీకి ప్రకటించేందుకు సర్వాలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ పి.యస్. సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలియజేశారు 114 నియోజకవర్గాలలోను 56 నియోజకవర్గాల తాలూకు వోటర్ల జాబితాలను ఇదివరకే ప్రకటించటం జరిగిందంటూ మిగిలిన 58 నియోజకవర్గాలలోను లెక్కలసేకరణ పూర్తి అయిందనీ, వోటర్ల జాబితాలు అచ్చులో ఉన్నాయనీ వీరన్నారు. వాటిని అక్టోబర్ ఆరంభంలో ప్రకటిస్తామన్నారు.

పియస్‌పి లీగులతో ఎన్నికల ఏర్పాట్లు

విరుదునగరం, సెప్టెంబర్ 24: ప్రజా సోషలిస్టుపార్టీ, ముస్లిమ్‌లీగుతో కేరళ కాంగ్రెస్ చేసుకున్న ఎన్నికల ఏర్పాట్లలో మార్పు జరుగుతుందనటాన్ని తాను విశ్వసించనని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ చెప్పారు.

ఈ విషయాన్ని అఖిలభారత కాంగ్రెసుసంఘం అసలు చర్చించేదీ లేనిదీ వ

పీరాకు కావలసిన
ఆ5 టెస్టాస్ సామగ్రి
బోల్టులు, నట్లు
రాగి సామగ్రి,
రంగులు, నేపులు,
W/W & గ్యాస్
ఇంజనీరింగ్ పనిముట్లు
ఫోర్జస్, బ్లోయర్లు
గన్ మెటల్ షీట్లు
అన్నిరకములైన సామగ్రులు
నజ్జర్లకు,- మమ్ము అడుగండి.
అబ్దుల్ కాదర్ & సన్సు
7, అంగప్పనాయక్ స్ట్రీట్,
పి. బి. బాక్సు నెం. 229,
జి. టి. మద్రాసు-1.

ఉద్యోగులు కావలెను
వెంకు 70+30 పై 18-35 వయస్సు. మెట్రిక్ వారు, కొద్ది రిహార్సల్ తో కావాలి ఫారము, దూరీకు రు 2. M. O. చిత్ర రంజన్ ఎంటర్ప్రైజెస్, హైదరాబాద్-1 కు పంపాలి. ఇంటర్ వ్యూ వార్డ్ లివ్వబడును ఫీలు 14. ఉద్యోగములాభములు త్వరపడండి.

రావలెను
చేతిగడియారములు, టేబుల్ గడియారములకు అర్డర్లు మంచి కమిషన్ మీద సంపాదించుటకు ఏజెంట్లు కావలెను టేటాను ఉచితం. Morison watch Co., 232, Dr. D. Naoroji Road. Fort, Bombay-1.

Advisory Service No: 11

మీ భీమా పట్టాను
పెయిడప్‌గా
చేసిన మీకు లాభదాయకమా

మీ కుటుంబమునకు ఆర్థికరక్షణ చేకూర్చడానికి మీరు మీ జీవితాన్ని భీమా చేశారు. మీ పట్టాను పెయిడప్ చేయుట వల్ల మీరు ఆశించిన ఫలితం దక్కదు. కనుక మీ పట్టాను పెయిడప్ చేసినందువల్ల మీకులాభదాయకము కాదు. మీ పరిస్థితులలో మార్పులవల్ల బహుశా మీ జీవిత భీమా ఏర్పాటులో ఏదో కొంత సర్దుబాటు చేయవలసిన అవుసరం కలుగవచ్చు. అటువంటప్పుడు మీకు దగ్గరగావున్న కార్పొరేషను బ్రాంచి ఆఫీసులో సలహా నడుగుట ఉత్తమం. మీ ప్రస్తుతపు పట్టా మీ అవుసరములకు తగవందువల్ల దానిని పెయిడప్ పట్టాగా మార్చుటకు మీరు అభిప్రాయపడినయెడల మీ సమీపమందున్న కార్పొరేషను బ్రాంచి ఆఫీసులో సంప్రదించి సలహానడగండి. మా బ్రాంచి మేనేజరు మీ పట్టాను పరిశీలించి, అందు అవుసరమైన సర్దుబాటులపై మీకు తగినసలహా నిచ్చును.

మీ జీవిత భీమా పట్టాను అమలులో వుంచండి. అవుసరమని తోచిన యెడల దానికింకా యెక్కువగా చేర్పండి. మీ పట్టాను పెయిడప్ చేయవద్దు. అందువల్ల మీ కేవిధమైన లాభము చేకూరదు.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

PNB/LIC/AD-11

300 బస్తాలకు 30 బస్తాల సరఫరా

పొన్నూరు, సెప్టెం 23: పట్టణంలో కోరోజులకు పైగా పంచదార కొరత యేర్పడినది. పట్టణ పౌరుల సంఘంవారి పంచదార డిపో పనికు లేని కారణాన పూర్తిగా మూసివేయబడినది. పొన్నూరు నియోజకవర్గం చుట్టుప్రక్కల గ్రామాలకు సెలకు కనీసం 300 బస్తాల పంచదార కావలసి యుండగా ప్రస్తుతం 10 బస్తాలు అయిదారు పట్టణాలకు లేదు. గత వారంలో విశేష ఖరీదుకు 2-25 వుండగా ప్రస్తుతం 2 రెట్లు 2-10 లకు కొద్దికొద్దిగా లభ్యమవుతున్నది. (స్వ. వి.)

పంచదార కరవు

నెల్లూరుపల్లి, సెప్టెంబరు 23: గ్రామంలో పంచదార దొరకటంలేదు. ఎవరికీ కోటా నిర్ణయించినందున దుకాణంలో వున్న బకీలకు వల్లి హెచ్చు ధరలకు కొని. ఇక్కడ ఇంకా హెచ్చుధరలకు అమ్ముతున్నారు. ప్రస్తుతం పీసెరు 3 వరకు ఉన్నది. పైగా లేచ్చిన రోజు లేదు అయిపోతున్నది. (స్వ. వి.)

ఖాళీగా, సెప్టెం 22: ప్రభుత్వాన్ని కూల్చ్రోయడానికి జరిగిన కుట్రలో ప్రమేయంఉన్న ఆరుగురు సినియారిటీ కాంగ్రెస్ నాయకులు మరుసటి పదవిని పొందినట్లయితే ఈ శక్తిని జీవితాన్ని గా మార్చివైపైందని సూడాన్ ప్రధాన మంత్రి ఇబ్రహీం అబ్బౌద్ చెప్పారు.

షెడ్యూల్డ్ జాతులకు స్థానాలు

1960 వరకు ఇప్పటి సౌకర్యాల పొడిగింపు

నవంబరులో రాజ్యాంగ సవరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: భారతప్రభుత్వంవారు, షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు లోక్‌సభలోను, రాష్ట్ర శాసనసభలోను సీట్లు రిజర్వుచేయడాన్ని 1970 వరకు పొడిగించడానికి వీలుగా రాజ్యాంగంలోని 334వసూత్రం సవరణకు ఒక బిల్లును పార్లమెంటు నవంబరు సమావేశాలలో ప్రతిపాదించగలరని తెలుస్తున్నది.

లోక్‌సభలోను, రాష్ట్ర శాసనసభలలోను ఇప్పటున్న సీట్ల రిజర్వేషన్ పద్ధతి 1960 జనవరి 26 వ తేదీతో అర్థం కానున్నది. దీనివల్ల ఇప్పటి శాసనకర్తలకు, లేదా ఇప్పటున్న కాంగ్రెస్ సీట్లలో పైన పేర్కొన్న వారికు అభ్యంతరం వుండేదేమో కాని, ఈ తేదీ తరువాతి జరిగవలసిన ఎన్నికలు మాత్రం రిజర్వేషను పద్ధతిని జరగడానికి వీలుపడేదు: కేరళ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి కాని వానిని 1961 జనవరి 26 లోగా పూర్తిచేయడం సాధ్యపడదు కనుక, న్యాయమైనంతి త్వరగా రాజ్యాంగంలోని ఇందుకు సంబంధించిన నిబంధనల సవరణ జరగవలసివుంది.

ఈ సవరణబిల్లు పార్లమెంటు సమ్మతి పొందినా, దానిమీద అభ్యంతరాలు అమోదముద్రపడే, అమలులోకి రావడానికిముందు దేశంలోని రాష్ట్ర శాసనసభలలో కనీసం సగమైనా ఈ బిల్లును అమోదించవలసి వుంటుంది కూడా.

ఆంగ్లో-ఇండియన్ ప్రతినిధులు తగినంతమంది ఎన్నిక కావలదనే సంతృప్తి కలిగినప్పుడు ఈ మైనారిటీవర్గం ప్రతినిధులను లోకసభకు భారత అధ్యక్షుడు, శాసనసభలో గవర్నర్లు నామినేట్ చేయడానికి అధికారాన్ని భారత రాజ్యాంగం యిస్తున్నది. ఇలా నామినేషనులు చేయవలసిన వ్యవధిని మరి పదిసంవత్సరాలు (1970) వరకు పొడిగించడానికికూడా ఈ సవరణబిల్లులో తగినవిధాన్నాలు చేస్తారట.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ నియమించిన ఉపసంఘంవారు షెడ్యూల్డ్ కులాలకు షెడ్యూల్ తెగలకు రిజర్వేషన్లను పొడుగించడానికి అంగీకరిస్తూ కాని, అంగుళుగాను ఒకసీటు రిజర్వేషన్‌తో ఇప్పుడున్న ద్విసభ్య నియోజకవర్గాల ఏర్పాటును రద్దు చేయాలని కోరారు. దేశం మొత్తంమీద ఏకసభ్య నియోజకవర్గాలను ఏర్పాటుచేసి, అందులో కొన్నిటిని షెడ్యూల్ కులాలకు షెడ్యూల్ తెగలకు రిజర్వు చేయాలని సూచించారు. ఈ సూచనను భారతి ప్రభుత్వం అమోదించగలదని, దీనికి తగిన పట్టుగా ప్రజాప్రాతినిధ్యంలో తగిన సవరణలను ప్రతిపాదించగలరని భావిస్తున్నారు.

అయితే ఇలా ప్రజాప్రాతినిధ్య చట్ట సవరణ కేరళ ఎన్నికలవాటికి జరగగలదా లేదా తెలియడంలేదు. కేరళ అసెంబ్లీలో 12 సీట్లు షెడ్యూల్ వర్గాలకు రిజర్వు చేసి వుంచారు. వచ్చే నవంబరు సమావేశంలో పార్లమెంటు ఈ సవరణను చేసినప్పటికి, అంగుళుగా జరగవలసిన ఏర్పాట్లకు కేరళలో ఎలాంటి ఆటంకం జరగదని అంటున్నారు. ఇప్పటివోటర్ల జాబితాలతో పాటు పన్నెండు ద్విసభ్య నియోజకవర్గాలను 24 ఏకసభ్య నియోజకవర్గాలుగా మార్పుచేసి విభజించవచ్చునని వివరిస్తున్నారు.

తిరువనంతపురం, సెప్టెంబరు 24: కేరళ గవర్నరుకు సలహాదారుగా నియుక్తులైన శ్రీ పి. వి. ఆర్. రావు శెంగరిశారదుల్ని మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

జిల్లా పురపాలక సంఘాల బిల్లు

తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలన

హైదరాబాదు, సెప్టెంబరు 23: "హైదరాబాదు జిల్లా పురపాలక సంఘాల (ఆంధ్రప్రదేశ్) సవరణ బిల్లును ఆరోగ్యం, స్థానిక పాలనకు సంబంధించిన ఉపసంఘం వారి పరిశీలనకు పంపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘం నిశ్చయించినట్లు ప్రభుత్వం నిన్న పార్లమెంట్రిం ఒక పత్రికా ప్రకటన చేసింది.

గతవారా రంభంలో జరిగిన జాతీయ సంఘ సమావేశానికి శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతవహించారు.

పరిశీలనలు పాంథిక పంక్షేమం, వైద్యం (ప్రజారోగ్యం, గృహవసతి, నీటి సరఫరా, వ్యవసాయం, భారీ పరిశ్రమలు గూర్చి ఉపసంఘాలు సమర్పించిన ఎనిమిదికి వివేదికలలో నిపారుసులను ఏకగ్రీవంగా ప్రాంతీయ సంఘం ఆమోదించినట్లు తెలిపింది.

గ్రామ పంచాయతీలు, సిటీ టవున్ మునిసిపాలిటీలు, హైదరాబాదు సికింద్రాబాదు మునిసిపలు కార్పొరేషన్ నిధులు, అధికారాలు, పన్నుల విధానం గూర్చి పరిశీలించి మూడు నెలల్లోగా నివేదిక అందజేయవలసిందిగా ఆరోగ్యం స్థానికపాలనా ఉపసంఘమును ప్రాంతీయ సంఘం కోరింది.

విద్యా సంస్థలలో ప్రవేశ నిబంధనలను పునర్వ్యవస్థీకరించే నిమిత్తం పాత ఉపసంఘమునే మరల పునరుద్ధరించి మూడు నెలలు లోగా నివేదిక సమర్పించవలసిందిగా వారిని కోరారు.

తెలంగాణాలో వ్యవసాయ భూముల విక్రయమునకు, ప్రావీణ్యం ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షలలో పుత్తీర్ణులయిన వారి సంబంధించి ఏకగ్రీవంగాం ప్రాంతీయ సంఘం రెండు తీర్మానములను కూడా ఆమోదించినట్లు తెలుస్తున్నది.

పరద నివారణకు రిజర్వాయర్లు

రాష్ట్ర ప్రభుత్వానికి వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 18:— గోదావరి వరద ఉధృతాన్ని తగ్గించి అరుపులోకి తెచ్చే నిమిత్తం అనువైన స్థలాల్లో రిజర్వాయర్లను నిర్మించటం అత్యవసరం అని కమ్యూనిస్టుపార్టీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోదావరి వరద ఏటేటా తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలో గోదావరీ తీరవాసులకు ఒక శాపంగా తయారైందని అన్నారు.

వరద బాధితులకు హానుభూతి తెలుపుతూ శ్రీ కృష్ణారావు ఇంకా ఇలా అన్నారు:

"పత్రికా ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి చెప్పినదాన్ని బట్టి కూళ్ళ దగ్గిరపడిన గండి 60 అడుగులనుండి అతి శీఘ్రంలో 200 అడుగులయినట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు పది గ్రామాలకే గాక ఇంకా అనేక గ్రామాలకు వరదదెబ్బ తగిలి వుంటుంది. ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చినప్పటికీ ఆ నివాసం, పంటపశువులు, ఇళ్లు నష్టం బి. రీతిగా జరిగివుంటుంది. భద్రాచలం దిగువన అనేక గ్రామాలలో వేలకొలది జనం నిరాశ్రయులై వుంటారు."

రామచంద్రపురం తాలూకా, కూళ్ళ వద్ద పడిన గండినిరూగ్గా ప్రస్తావించి ప్రతి సంవత్సరం ఇలాంటివి సంభవించకుండా శాశ్వత నివారణ కార్యక్రమం అమలు జరపాలని శ్రీ వై. వి. కృష్ణారావు చెప్పారు.

అణు విమానాలు

ప్రవేశపెట్టాలని అమెరికన్ ప్రభుత్వానికి సూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 23: వీలైనంత త్వరలో అణుశక్తితో పనిచేసే విమానాలను ప్రవేశపెట్టాలని అమెరికా కాంగ్రెసు అణుశక్తి సంఘం ప్రభుత్వానికి సూచించింది.

ప్రస్తుతం అంగుళంటులో ఉన్న నిజ్జాన్ పన్నుపూను వినియోగించుకొని వాటిలోకి ఐదుసంవత్సరాలలో అణుశక్తితో పనిచేసే విమానాలను ప్రవేశపెట్టవచ్చునని నిపుణులు తెల్పారు.

లావోస్ దళాల పురోగమనం

ఉత్తర వియత్నాం సరిహద్దుల వరకు

వియన్‌షియాన్, సెప్టెంబరు 23:— లావోస్ రాష్ట్రంలో ఉత్తర వియత్నామ్ సరిహద్దు ప్రాంతంలోవున్న మూడు పట్టణాలు లావోస్ ప్రభుత్వ దళాలు చొచ్చుకొనిపోయి సాధారణ పౌరులకు సహాయపడ్డారని తిరిగి ఆక్రమించుకొన్నట్లు సమాచారశాఖ నేడు ప్రకటించింది.

అయితే, కమ్యూనిస్టు అభిమానులైన పథేట్ లావో విప్లవకారులు మూడవ పట్టణం భాగంలో తమ స్థావరాలను బలపరుచుకొంటున్నట్లు సమాచారశాఖ వెల్లడి చేసింది.

పరిశీలక దళాలు వున్నప్పటికీ శామ్ నువ, లంకౌంగ్ రాష్ట్రాలలో గోరిల్లా యుద్ధం సాగుతూ వి వున్నదని పైవిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

శామ్‌నువ రాష్ట్రం ఆగ్నేయ భాగంలోవున్న ట్యూకొలవద్ద ఐదు సార్లు సంఘర్షణలు జరిగినట్లు వార్త చేరింది. ఈ కోటను సెప్టెంబరు 12 వ తేదీన తిరుగుబాటుదారులు స్వాధీనపరుచుకొన్నారు. అయితే మర్నాడే ప్రభుత్వదళాలు కోటను ముట్టడించి తిరిగి పరచుకొన్నవి.

సమితి సంఘానికి విజ్ఞప్తి

సైగాన్, సెప్టెంబరు 23: దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టుల విద్రోహకర చర్యలను అరికట్టవలసిందని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘానికి దక్షిణ వియత్నామ్ లయజాన్ సంఘం నేడు విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వాధికారులచేత జిక్కిన ఒక ఉత్తర వియత్నాం జాతీయుడు దక్షిణ వియత్నాం ఎన్నికలలో విద్రోహానికి తనను నియోగించినట్లు వాంగ్మూలమిచ్చినట్లు లయజాన్ సంఘం వల్లడించింది.

సహారాలో ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలు

యూరోపియన్ దేశాలకు ప్రమాదం

సమితి కార్యాలయం, సెప్టెంబరు 23: సహారా ఎడారిలో ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలు జరిపి నట్లయితే, రేడియో ధార్మికతకి తాలూకు అణురజము యూరోపియన్ దేశాలవిగాగా పయనిస్తుందని జెనోస్లావేకియా విదేశాంగ మంత్రి శ్రీ వాక్లావ్ జేవిడ్, సమితి సర్వసభ్య సమావేశంలో హెచ్చరించారు.

ఈ ప్రమాదాన్ని అరికట్టటానికి గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నట్టు తమ ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

లారీక్రిందపడిన స్త్రీ మరణం

పంగోలు, సెప్టెంబరు 24: కుంట్లపల్లి సమీపంలో జి. టి. రోడ్డుపై 19 తేదీన సి. హెచ్. సుబ్బమ్మ అనే 50 ఏండ్ల స్త్రీ ప్రమాదవశాత్తు ఒక లారీ క్రిందపడి అక్కడనే మరణించింది. దర్యాప్తు సాగుతోంది. (స్వ. వి.)

సహజీవనంపట్ల రష్యా ఆసక్తి

గెయిట్ స్కెల్ విశ్వాసం

బిస్టల్, సెప్టెంబరు23: సహజీవనం పట్ల రష్యనులు చూపుతున్న ఆసక్తి యదార్థమైనదేనని తమకు అనిపిస్తోందని లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హ్యూగ్ గెయిట్ స్కెల్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ మాసం జరుగనున్న ఎన్నికలలో ప్రధానమంత్రి పదవికి శ్రీ మాక్మిలన్‌కు శ్రీ గెయిట్ స్కెల్ ప్రత్యర్థి. ఎన్నికల ప్రచారంలోనే నిన్న పర్యటన ప్రారంభించిన శ్రీ గెయిట్ స్కెల్ ప్రధానంగా ఇక్కడి ఏర్పాటైన సభలో ప్రసంగించారు.

రష్యా ప్రధానమంత్రి శ్రీ నికితా క్రుశ్చేవ్ ప్రస్తుతం అమెరికాలో పాల్గొనుచున్న పర్యటన సందర్భంలో ఎగుర్కొన్న అభిప్రాయభేదాలవల్ల కలిగే పరిణామం ఏమిటి? అని ప్రశ్నించగా శ్రీ గెయిట్ స్కెల్ ఇలా చెప్పారు. "శాంతికోసం కృషి చేయడానికి ఇదిమన్ని ఏ విధంగాను నిరుత్సాహపరిచదు. సహజీవనం కొనసాగాలని రష్యనులు చెబుతున్నప్పుడు వారు యదార్థంగానే ఆ మాట అంటున్నారని వారు అనిపిస్తోంది. అంతర్జాతీయరంగంలో ఆచరణ యోగ్యమైన విషయాలమీద చర్చించడానికి వారు సిద్ధంగా ఉన్నారని నా అనుభవంలో నేను గ్రహించాను."

రష్యా దంపతుల ఇద్దరు బిడ్డలు

అమెరికా పంపడానికి శ్రీ కృశ్చేవ్ ఆదేశం

డెమొనిస్, సెప్టెంబరు 23: షికాగో దంపతుల పిల్లలు ఇద్దరు సోవియట్ రష్యానుంచి వచ్చివెయడానికి తగిన ఏర్పాట్లు చేయమని రష్యాప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడు తన విదేశమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోకు ఆదేశించారు.

పోలిస్ నిమోనిస్ దంపతులు 1944 లో రష్యానుంచి అమెరికాకు వచ్చారు. గత యుద్ధంలో రష్యన్ సైనికులు లిగుపెనియాలో మిగిలివున్న జర్మన్ సైనికులను బయటికి తరిమివేస్తున్న సమయంలో ఈ దంపతులు పైకిళ్లమీద పారిపోయివచ్చారు. తమ పిల్లలు చాలా చిన్న వయస్సులో వున్నందువ వారిని వెంట తీసుకురావడానికి వీలు లేకపోయిందట. వారిప్పుడు రష్యాలో తాతిమ తత్తివలవద్దర వున్నారట.

ఇద్దరు పిల్లలలోను కుమార్తె వయసు ఇప్పుడు 20, కుమారుని వయస్సు 17. వీరు తమతో చేరడానికి సహాయపడమని కోరుతూ శ్రీ లియోనస్ అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ నిక్సన్‌కు, డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ అడిలాయ్ స్టీవెన్‌సన్‌కు, శ్రీ కృశ్చేవ్‌కు ఇదివరకే లేఖలు వ్రాశాడట.

షికాగోలో భవనాల ఏజెంటుగా వున్న శ్రీ లియోనస్, హఠాత్తుగా నేడిచ్చటికి వచ్చి సోవియట్ ప్రధానితో ముఖాముఖి చర్చకు నిశ్చయించుకున్నాడు. తన సతీమణితో సహా శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకొని అయిదు నిముషాలు మాట్లాడారు. ఆ వెంటనే వారి పిల్లలు రష్యానుంచి రావడానికి ఏర్పాట్లు చేయమని శ్రీ కృశ్చేవ్ ఆదేశించాడు.

భర్తతో పాటు దేవ్ బా ఇంకా ముగ్గురూ అరెస్టు

అమ్రేలీ జిల్లాలో 58 మంది విషాదమృతికి కారణభూతులైన వారిపై చర్య

రాజకోట, సెప్టెంబరు 24: అమ్రేలిజిల్లా జినాకా గ్రామంలో గత ఆదివారంనాడు జనం త్రొక్కిడికి దారితీసిన సంఘటనల దర్యాప్తు సందర్భంలో, పోలీసులు నిన్న 18 సంవత్సరాల వయస్సుగల దేవ్ బా అనే స్త్రీని, ఆమె భర్త అందుభాను, మరో ముగ్గురిని అరెస్టుచేసి ఈవేళ రాజులా ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు.

దేవ్ బా దంపతులుకాక, అరెస్టు చేయబడిన మిగతా ముగ్గురు పోలీసుపై దాడిచేసే వారని పోలీసులు తెల్పారు.

ఇంకా దర్యాప్తు కొనసాగించేందుకు వీరిసందరిని నిర్బంధంలో ఉంచడానికి పోలీసులు కోర్టు అనుమతి కోరారు. ఈ దరఖాస్తుపై కోర్టు రేపు నిర్ణయిస్తుంది.

దేవ్ బా భవానీదేవత అవతారమనీ, ఈమె ఏవో మహత్యాలు జరుపుతోందనీ పుట్టిన పుకారులవల్ల సుమారు 50 వేల మంది జినాకా గ్రామానికి రావటంతో త్రొక్కిడి సంభవించింది. ఈ త్రొక్కిడిలో మొత్తం 58 మంది మరణించారని ఈవేళ అధికారికంగా తెలిసింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం జన్మదినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24: అక్టోబరు 18 వ తేదీ ఆదివారం శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి 61 వ జన్మదినోత్సవం విశాఖపట్నంలో ప్రజాపార్టీ కార్యాలయములో జరపిం చుటకు నిశ్చయమైంది. ఎల్లరు విచ్చేసి ఆరోజు కార్యక్రమంలో పాల్గొని ఉత్సవమును జయప్రదము చేయవలసిందిగా ఆహ్వాన సంఘంవారు కోరుచున్నారు.

భక్రా ఆనకట్ట మరమ్మతులు

నాంగల్, సెప్టెంబరు 24: భారత నాంగల్‌దగ్గరకు చెందిన నీటమునిగి పనిచేసే నిపుణులు నిన్న ఉదయంనుంచి భక్రా ఆనకట్టవద్దవున్న ఎడమవైపు పవర్ క్రాస్‌కు చెందినవి మున్నగు రటన్నల తలుపును నీటినుంచి బయటికితీశారు.

పవర్ హౌస్ ప్రక్క తూముమునుంచి వస్తున్న జలప్రవాహా మార్గంలో అడ్డుగా ఈ తలుపుపుంది. దీనివల్ల నీట మునిగిన విద్యుత్కేంద్రభాగాలను బయటపేయడం కష్టమవుతుంది: 58 అడుగులలోతుకు మునిగి, పనిచేసే, ఈ నాగానిపుణులు ఈ ఘటితాన్ని సాధించారు. అందులో శ్రీ మిశ్రా అనే నావికుడు ఎంతో పట్టుదలతో రెండు గంటలసేపు నీటిలోవుండి, ఈ తలుపుకు కొక్కి తగిలించగలిగారు.

విద్యుత్ యంత్రాలను అమర్చే లప్పుడు, భవనంలోకి నీరుచేరకుండా నివారించడానికి ఇలాంటి తలుపులు అమర్చుతారట. గత ఆగస్టు 21 వ తేదీన జరిగిన ప్రమాదంలో పనిపాడుపడిపోయిందట.

రష్యా ఆనకట్ట

ఇంకా ఆలస్యం

వాషింగ్టన్, సెప్టెంబరు 23: భారత నాంగల్‌దగ్గరకు చెందిన నీటమునిగి పనిచేసే నిపుణులు నిన్న ఉదయంనుంచి భక్రా ఆనకట్టవద్దవున్న ఎడమవైపు పవర్ క్రాస్‌కు చెందినవి మున్నగు రటన్నల తలుపును నీటినుంచి బయటికితీశారు.

పవర్ హౌస్ ప్రక్క తూముమునుంచి వస్తున్న జలప్రవాహా మార్గంలో అడ్డుగా ఈ తలుపుపుంది. దీనివల్ల నీట మునిగిన విద్యుత్కేంద్రభాగాలను బయటపేయడం కష్టమవుతుంది: 58 అడుగులలోతుకు మునిగి, పనిచేసే, ఈ నాగానిపుణులు ఈ ఘటితాన్ని సాధించారు. అందులో శ్రీ మిశ్రా అనే నావికుడు ఎంతో పట్టుదలతో రెండు గంటలసేపు నీటిలోవుండి, ఈ తలుపుకు కొక్కి తగిలించగలిగారు.

విద్యుత్ యంత్రాలను అమర్చే లప్పుడు, భవనంలోకి నీరుచేరకుండా నివారించడానికి ఇలాంటి తలుపులు అమర్చుతారట. గత ఆగస్టు 21 వ తేదీన జరిగిన ప్రమాదంలో పనిపాడుపడిపోయిందట.

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక
బుధవారం 30-9-59 — 64 పేజీలు వెల 2 ణ. పై.
ఈ వారం విశేషాకర్షణ
ముమూర్ష (కథ) — రావి కొండలరావు
★
తీరని కోరిక (కథ) — పైడి సుబ్బరామశాస్త్రి
విపర్యయాలు (కథ) — వి. ఎస్. రామం
★
వనితాలోకం వ్యాసాలు
వనితలూ వ్యక్తిత్వాలూ, పిల్లలపెంపకం, వాదన అవసరమా?
చిత్రసమీక్ష: సిపాయికూతురు, చాంద్, ఉజాలా
★
తెలుగు వెలుగులు: — కాశీశ్వరరావు
ఇంకా రాజధానికబుర్లు, న్యూఢిల్లీ లేఖ, బాలసాహితి, చదరంగం, ఆంధ్ర గళ్ళనుడికట్టు మొదలైన శీర్షికలూ, వ్యంగ్యచిత్రాలూ.

NO.1 SIZE 10½
PUJA CONCESSION
ALSO A WATCH FREE
On order for three Watches
21 Jewels WATERPROOF SHOCK PROOF Centre Second Radium dial Wrist Watches Each guaranteed 5 yrs.
NO.1 WRIST WATCH
21 JEWELS WATERPROOF CHROME 60/-
21 JEWELS ROLD GOLD 65/-
NO.2 WRIST WATCH
21 JEWELS WATERPROOF CHROME 65/-
21 JEWELS ROLD GOLD 70/-
NO.2 SIZE 9½
PIONEER WATCH Co.
PO. BOX NO. 11473, CALCUTTA 6

*
ప్రతీ రోజూ
ప్రతీ ఇంటా
ఎవరైనా
వాడుచున్నట్టిది
లక్సు
శిరోజములను-
నలుపు చేయునట్టిదిగాను
లేదా
తల-నూనెగాను
వాడుచున్నారు.
Lux
బోర్ ఏజెంట్లు:
ఎమ్.ఎమ్. అండ్ బ్రదర్స్
హైదరాబాద్-1
ఏజెంట్లు:
సి. నరోత్తమ్ అండ్ కం.
బొంబాయి-2
TEL.

ముద్రాసు ఏజెంట్లు మెసర్సు. జే. బంబాయ్ & కంపెనీ, మద్రాసు. ఎగుమతి వినియోగం. కన్నింటికి మెసర్సు: ఎం.ఎం. అండ్ బ్రదర్స్, హైదరాబాద్. వారిని సంప్రదించండి

ఎట్లు, ఎందుచేత
అనాసిన్
అందరి నాలుగు మందులవల్ల
నొప్పిని నివారించుటకు
చాలామంచిది
'అనాసిన్' వైద్యానికంగా చేర్చబడియున్నది అందరి నాలుగు మందులలో వైద్యుని సురక్షిత మైన పరిశోధన యోగ్యమువలె నొప్పి తగ్గించుటకు పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తలనొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, నొప్పులు నొప్పులను తగ్గించును. (2) పరమాణు పోట్లను శమన పర్చును—మిమ్మల్నిని సుఖముగా నిద్రపోవ జేయును. (3) మాంద్యమును పోగొట్టును. (4) జ్వరమును తగ్గించును. ఈ విధంగా నాలుగు మందులుగల 'అనాసిన్' నొప్పి నివారణకు చాలామంచిది. ఎల్లప్పుడూ గృహమందు 'అనాసిన్' మ ఉంచుకోండి.
ANACIN
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.
TEL. W. 22 A

అనుభవించండి
"కృష్ణన్ సౌఖ్యమును"
అనుభవించండి
వాడి రూపబడే ఋజువు చేయబడినవౌషధమువంటిది మరేదీ లేదు, ఇంక కృష్ణన్ తరతి రాలనుంచి కోట్లకొలదీ ఒళ్లు నొప్పులబాధితులకు ఉపశమనం చియయున్నది. ప్రతి రోజూ కృష్ణన్ మీతోడు మిమ్మలను ఆరోగ్యవంతులుగాను సౌఖ్యంగాను వుంచును. గనుక నొప్పులు, బాధలు మీకు అకాల వార్ధక్యమును గలిగించనీయకండి. కృష్ణన్ యందలి ఖనిజ లవణములు సమగ్ర మస్త్రిష్కము శరీర ప్రకృతిలో చేరుచుండే హానికరమైన పనికిమాలిన అమ్ములను బైటకు త్రోసివేయుచూ, తప్పుగా తొలగించబడుటను పరిగ్రహించుటవల్ల నొప్పులు నొప్పులకు మూలకారణమును తొలగించి నిర్మూలించును. మీరు కృష్ణన్ తీసుకొని ప్రతిరోజూ దానిని సేవించేకు పిల్ల – పరిరక్షణ సుఖభోజనమునిచ్చే ఆ నొప్పులు, బాధలు మీయొద్దకేరవు.
కృష్ణన్ కెమిస్టులందరివద్దను, స్టోరులందును దొరకును.

కొత్త జెయంట్ టైరు

థోర్

బరువైన ట్రక్కుల పనికి

- గట్టి షోల్డర్ డిజైను
- ప్రతి రూపాయి పెట్టుబడికి ఎక్కువమైళ్లు వెడుతుంది
- కొత్త సాటిలేని ట్రెడ్‌వల్ల ఎక్కువ రక్షణ
- నూతన ట్రెడ్‌వల్ల టైర్లుజారవు
- రబ్బరు గట్టివలన పెద్ద దెబ్బలకు తట్టుకుంది.

థోర్ అంటె ట్రక్కింగ్ సర్వీస్‌లో కొత్త లాభం



GOODYEAR

ప్రపంచంలో సాటిలేని టైరు కంపెనీ

PSTB 11

P.U.C.(లేక)S.S.L.C.(లేక)H.S.C. పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి; విద్యార్థినులకు శిక్షణ యివ్వబడును.

పోస్టల్ & రైల్వే టెలిగ్రఫీస్టులకును, సిగ్నలర్స్‌కును, అపిషోట్ పేమనుమాపకర్లుగను, సిగ్నలర్స్‌కును, సైరీ లేస్ ఆపరేటర్లుగను మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను పనిచేయుటకు శిక్షణ యివ్వబడును పూర్తి వివరములకు 50 న.పై. M. O. ద్వారా పంపవలయును.

Principal
A. T. & W. T. College
Pothurivari thota, Guntur-1.

త్వరపడుడు అమ్మకమునకు

ము శ్రీశ్వరం శ్రీ న్యూ జగన్మోహిని కేశవస్వామి బాయిల్డ్ రా రైస్ అండ్ ఆయిల్ మిల్లు యీ దిగువ సామానులతో అమ్మబడును.

7/H. R. టైపుగల 35 హార్స్‌పవర్ రష్టన్ ఆయిల్ యింజను 1; 8 అశ్వముల 2 షెల్లరు గాల్టుగల షెల్లరు సిసం 1 హుల్లరు 2 ఉప్పిడి బియ్యం కోను 1 మెరైన్ బాయిలరు 10 హార్స్ పవరు గలది-1 డబ్ల్యు పీలెండరు వాటికంప్లీటు యింజను 1 లాహోరు యెక్సెల్లరు ఫీలరు బాక్సుతో పవా డివ్యామాస్కు యినుప నూనె గానుగలు ర్. డి. సి. కర్రెంటు డైనమో 1 యినుప నూనె టాంకులు-3 పిండిమిషను-1 డికాన్టు కేడరు 1; ఉప్పిడిబియ్యం మండీలు నోజ్కు బి 150 లు ఆరేకర్లు పవా

బలయువారు 31-10-59 పంలరం లోగా తెలుసుకొన కోర్తాము.

బచ్చు పశ్వనాధం,
పార్టనరు.
ముక్కొమల, అమలాపురం తాలూకా.

సమితి పర్యవేక్షకులపై పాక్ సైనికుల కాల్పులు

జమ్మూ, సెప్టెంబరు 24:- జమ్మూ రాష్ట్రంలో నౌషేరా ప్రాంతంలోవున్న సమితి పర్యవేక్షకదళంపై సెప్టెంబరు 21 వ తేది ఉదయం పాకిస్తాన్ సైనికులు తుపాకికాల్పులు జరిపారని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ ప్రాంతంలోని బరో గ్రామంవారు పాకిస్తాన్ సైనికుల మద్దతుతో నౌషేరా ప్రాంతంలో జోక్యం చేలుకోసుకుని పోవడానికి ఆపిలి ఉదయం యుద్ధవిరమణ సంధి నీతిని అతిక్రమించి భారతి భూభాగంలో ప్రవేశించారు.

పాకిస్తానీలు కోతిలు ప్రారంభించగానే భారతీయులు ఆసంగతిని సమీపంగావున్న భారతీయ సరిహద్దు రక్షక పోలీసు సిబ్బందికి తెలియజేశారు. భారతీయ పోలీసుదళాన్ని చూడగానే పాకిస్తానీలు సరిహద్దు ఆవలికి పారిపోయారు. వారితో కూడా వచ్చిన పాకిస్తాన్ సైనికులు భారతి భూభాగంనుంచి వైదొలడానికిమారుగా పోరాటానికి ఉద్యుక్తులైనారు. భారతీయ పోలీసుసిబ్బంది ఈ సమాచారం సమితి పర్యవేక్షకులకు ఎరుకపరచారు. పర్యవేక్షకులు ఆ ప్రాంతం చేరుకున్నారు. సాయంకాలం 5 గంటలకు పాకిస్తాన్ సైనికులు సరిహద్దు ఆవలికి వెళ్ళిపోగా, కొనివారిలో ఒకడు సమితి పర్యవేక్షకులపై తుపాకి కాల్పులు ప్రారంభించాడు. సమితి పర్యవేక్షకులు భారతీయ పోలీసులు అక్కడికక్కడ దాగినారు. పాకిస్తాన్ సైనికులు సాయంకాలం 6 గంటలకు భారతిభూభాగం విడిచిపోయారు. సమితి పర్యవేక్షకులు, భారతీయ పోలీసులు తమతమ కేంద్రాలకు తిరిగివెళ్లారు.

కాశ్మీర్‌లో 53 బాంబుల ప్రేలుడు

ఐదుగురి మృతి: పాకిస్తానీ దుండగుల చర్యలు

శ్రీనగర్, సెప్టెం 24: 1958-59 సంవత్సరంలో పాకిస్తానీ దుండగుల చర్యలమూలంగా రాష్ట్రంలో 53 బాంబులు ప్రేలాయని విద్యామంత్రి శ్రీ ఎం. ఎస్. అజాద్ శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఈ వేళ తెల్పారు. ఈ బాంబుల ప్రయోగాలలో ఐదుగురు మరణించారనీ, 12 మంది గాయపడారనీ మంత్రి వివరించారు.

అంజమ్మ ఫిర్యాదు

విషప్రయోగం జరుగలేదని నిర్ణయం

పొన్నూరు, సెప్టెంబరు 23: పొన్నూరు వాస్తవ్యుడు అలపాటి రాధాకృష్ణమూర్తి ఈ ఏడాది మార్చి 22 వ మరణించిన సందర్భంలో ఆయనభార్య అంజమ్మచేసిన ఫిర్యాదును పురస్కరించుకుని పోలీసులు రాధాకృష్ణమూర్తి చితాభస్మాన్ని రసాయనిక పరీక్షకు పంపారు. విషప్రయోగంవల్ల మరణించలేదని పరీక్షలో తేలినట్లు ఆమెకు ఇప్పుడు సమాధానం వచ్చింది.

తన భర్త విషప్రయోగం వలన మరణించాడనీ, ఆకస్మిక మరణవార్త తెలుసుకోవడానికి పరవసరావుపేటలో ఉండగా తనకు తెలుగలేదని అంజమ్మ ఫిర్యాదు చేసినట్లు, దానిపై పోలీసులు రాధాకృష్ణమూర్తి తలిదండ్రులు ఆలపాటి త్రిశూలపాణి, హైమవతి, గారలపై కేసు నమోదుచేసినట్లు ఏప్రిల్ 8-వ తేదీ ఆంధ్రపత్రిక 5-వ పేజీలో ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే.

పోలీసుల దర్యాప్తులో మరో విషయంకూడా తేలింది. అసలుమంటే, అంజమ్మకు ఆమె భర్త 1958 లోనే విడాకులిచ్చారనీ, వారిద్దరికీ ఎట్టి సంబంధం లేదనీ. (స్వ. వి.)

కాఫీ ధర పెరుగుదల

మదనపల్లి, సెప్టెంబరు 24: నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఇప్పటి దిన దినానికి విపరీతముగా పెరిగిపోతూవున్నవి. బియ్యం పీడో ఒకధరకు దొరికే అవకాశం వున్నప్పటికి, పంచదార మాత్రము మార్కెటులో మాయమైపోయినది. దొంగ మార్కెటులో పీశె పంచదార రూ 2-80 మొదలుకొని రూ 3/- వరకు దొరుకుతున్నట్లు తెలియవచ్చినది. దక్కిన ధర పెరిగిన కారణముచేత స్థానిక కాఫీహోటళ్లలో కాఫీ ధర కూడ పెరిగినది. ధాన్య వ్యాపారస్తులు ఇప్పటినుండి, పప్పు, కారులు మొదలగు ధాన్యములను పాకాలు రాష్ట్రాలకు లారీలద్వారా రవాణా చేయడంచేత బియ్యం శేరు ఒకటికి రూ 1-1-0, నుండి 1-2-0 వరకు క్రయించబడుతున్నవి. ఇందుతోపాటు ఇతర వస్తువులు కూడ ధరలు పెరిగియున్నవి. చింతపండు పీశె రూ 2-8-0 పేరకు, మిరపకాయలు శేరు 0-12 0 నుండి 0-18-0 వరకు విక్రయించుచున్నారు. పెరుగుతున్న ధరలకూడా పెరిగియున్నవి. మధ్యతరగతి ప్రజ ఎక్కువ బాధపడుతున్నారు. (స్వ. వి.)

ఆసియా సమస్యల పరిష్కారం

ప్రధాని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

టోహరాన్ సెప్టెంబరు 21: "గతంలో మనం ఆసియా సమస్యల పరిష్కారానికి యూరోపు అమెరికా మున్నగు ఇతర ప్రాంతాలవారి ఆలోచనలపైఅత్యధికంగా ఆధారపడి ఉన్నాము. మన సమస్యలు గురించి అంతగా ఆలోచించడం వారి మంచితనానికి తార్కాణం. అయితే ఎంతటి సామర్థ్యం ఉన్నప్పటికీ మన సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషించి తగిన వ్యక్తులు వారుకారు. ఇతరుల ఆలోచనల్లో ప్రయోజనం పొందుతూ ఆసియా దేశాల్ప్రజలు మాత్రమే తమ సమస్యలను పరిష్కరించుమార్గాలు అన్వేషించవలసిన" అని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ చెప్పారు.

పర్షియా భారతదేశాల సంఘం ఏర్పాటుచేసిన బహిరంగసభలో శ్రీ నెహ్రూ పై విధంగా చెప్పారు. భారతి ప్రధాని రేపు ఉదయం ఇక్కడినుంచి ఢిల్లీకి తిరిగి వెళ్ళుతారు. ఈ బహిరంగ సభతో టెహరాన్‌లో ఆయన కార్యక్రమం ముగిసినది.

పర్షియా భారతిదేశాలు మహోత్తమమైన ప్రాచీన సంప్రదాయాలు పరిరక్షించుకొంటూ, శాస్త్రీయ సాంకేతిక రంగాలలో వచ్చిన గొప్ప మార్పులకు అనుగుణంగా పురోగమించగలవని ఆశిస్తున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ ఉభయ శాలు తమ ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకొనగలవని, ఔదాసీన్యం వహించవని ఆశిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు. చిరకాలం అపరిష్కృతంగా ఉండే సమస్యలు క్రమంగా పెద్దవై చివరికి వాటిని ఉపేక్షించేవారి మనగడకే ముప్పు తెచ్చిపెట్టగలవని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

భారతీయ నాయకులు, పండితులు, కవులు ఆటగాళ్లు ఇతోధికంగా పర్షియా దర్శించేటట్లు చూడడానికి తన చర్యలుజరపమని ప్రధాని శ్రీ నెహ్రూకు శ్రీమతి ఇందిరా గాంధీకి పంపాయిస్తుండు డాక్టర్ దఫార్ విజ్ఞప్తి చేశారు.

వానపల్లివద్ద గండి పడకుండా రక్షణ

ముంగండ, సెప్టెంబరు 22: కొత్తపేట తాలూకా వానపల్లి దగ్గర గోతామికి, కల ఏటిగట్టు మూడువంతులు కొట్టుకుపోవడం మూలాన్నీ పోయింది. ప్రక్కనే సుమారు 10 వేలమందికు జీవనాధారమైన వానపల్లి గ్రామం ఉన్నది. ప్రజలు అదృష్టవంతులబట్టే, అధికారులు, అనధికారులు చేసినవి తీవ్రకృషి మూలంగా ఏటిగట్టు గండిపడకుండా ఆగింది.

వెలగోజులనుంచి అచ్చట, పుల్లేటికుర్రు అభివృద్ధి కేంద్ర అధికారి శ్రీ వీరాస్వామి; రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ మాడుగుల సత్యనారాయణ, మాపరీక్షకుడు శ్రీ కొంపెల్ల నాగేశ్వరరావు, రక్షణ విషయంలో జరిపిన కృషి ప్రశంసనీయం. వానపల్లి, వాడపాలెం గ్రామాల ప్రజలు వేలాదిమంది పాల్గొని రక్షణకై పాటుపడ్డారు.

ముంగండ ప్రాంతంలో 6 వేల నిరాశ్రయులు

ముంగండ, సెప్టెంబరు 22: ఈ ఏటి వరదలలో తీవ్రనష్టానికి గురియైన గ్రామం బండార్లంక. ఇప్పటఅందరూ చేసేది పాడిపశువులే. గ్రామానికి రెండువైపులా ప్రవహించు శాఖల ద్వారా వరదనీరు ప్రవేశించి గ్రామంలో మూడువంతులు నీట మునిగింది. గతనెల 20 వ తేదీనుంచీ కూడా గ్రామం వరదనీటిలోనే ఉందని చెప్పాలి. ఇప్పటగల చినదంద్రపురం వీరభద్రపురం పాత బండార్లంకలలో సుమారు 200 ఇళ్ళు దాకా నీటిలో నానినందున కూలిపోతున్నాయి. నెలరోజులనుంచీ చేసేది పాడిపశువుల మడ్గాల గుంటలు నీటిలోనే ఉన్నందున వారివృత్తికి ఆటంకం కలిగింది. పస్తులతో వారంతా మెట్టప్రదేశాలపైనే కాలం గడుపుతున్నారనటంలో అతిశయోక్తి లేదు. 6000 మంది దాకా ఈ ప్రాంతంలో ప్రజలు నిరాశ్రయులయారు. ఇప్పటికి ప్రభుత్వము 2 బస్తాల బియ్యం మాత్రమే పంచారు. శ్రీయుతులు పేరి రామేశ్వరశర్మ పిచ్చిక వంకన్న; పిచ్చిక వీరాజు, పిచ్చిక సుబ్బారావు; జాన వీరభద్రరాజు, అమ్మతిరాజు; కొండా రామరాజు; కాకిన వెంకటరత్నం 10 రోజులపాటు వరుసగా వరదబాధితులకు అన్నదానం చేశారు.

బిలపచిల్లి కొప్పుస్తులు శ్రీ ఉప్పుగంటి వీరభద్రుడు అండ్ సన్సు వారు ఆగుబస్తా బియ్యం గ్రామంలో వరదబాధితులకు పంచారు. శ్రీయుతులు బాపిన తాతారావు బ్రదర్సు; వాపాముక్కి లింగం పిచ్చిక సుబ్బన్న; బియ్యం పంచిపెట్టారు.

ప్రభుత్వ సహాయంకంటె ప్రజల సహాయమే చాలాఎక్కువ ఉంది. అయితే ప్రభుత్వం నిరాశ్రయులకు వైద్యసౌకర్యం విషయంలోను వారు కనుగుణంగా ఆదేశాలు ఆయా పదార్థాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి అవసరం. (స్వ. వి.)

ముగ్గురు బందిపోటు దొంగలవధ

మధ్యప్రదేశ్ పోలీసుల ఘనకార్యం

భోపాల్, సెప్టెంబరు 23: పేరుపడ్డ బందిపోటుదొంగ లాల్ సింగ్‌ను, అతని ఇద్దరు అనుయాయులను నిన్న సాయంత్రం పోలీసులు భింద్ జిల్లా, చాంబ్రోరతి గ్రామంలో తుపాకులతో కాల్చి చంపారని ఆంతరంగిక శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. ఆర్. దీక్షిత్ ఈ వేళ విధాన్ సభలో తెల్పారు.

దొంగలముఠాకు, పోలీసులకు మధ్య జాలుగుగంటలసేపు తుపాకికాల్పులు జరిగాయనీ, ఈసందర్భంలో దుండగులు పోలీసులపై 80 రౌండ్లు కాల్పులు జరిపారనీ ఉపమంత్రి వివరించారు. సంఘర్షణలో లాల్ సింగ్, అతని ఇద్దరు అనుయాయులు చనిపోయారనీ, గాయపడిన పేరొకడు తప్పించుకు పారిపోయాడనీ ఆయన చెప్పారు.

ఈ బందిపోటు దొంగలు 15 దోపిడీలు, 15 హత్యలు, అపహరణలు చేశారనీ, ముగ్గురువ్యక్తుల ముక్కులు కోసేశారనీ శ్రీ దీక్షిత్ తెల్పారు.

లాల్ సింగ్ రాజస్థాన్‌లో కూడా ఏడుహత్యలు చేశాడు. మధ్యప్రదేశ్‌లోని శివపూర్ విభాగంలో కూడా అనే గ్రామంవద్ద తన జీవితకు బెదురుగురిని బలి ఇచ్చాడు. మొత్తం 105 మందిని దంపదలిచ్చానని ఇతడు ప్రకటించాడు.

ఫోన్: 22-6287 తంతి: "NASIHMO"

ఎ. యి. మోహసిన్ & కంపెనీ.

తయారు చేయువారు:



పప్పుల మర

ఎమరీరోలర్లు, కార్బొరాండమ్, బియ్యమరలు, యంత్రములు, పిండిమరలు, డస్ట్‌ఫాన్ వగైరా.

స్టాకిస్టులు:

బాల్ బేరింగులు, సి. ఐ. & డబ్ల్యు. ఐ. పుల్లర్స్ మెషినరీలు వగైరా.

71, నేతాజీ సుభాష్‌రోడ్, కలకత్తా-1.

సేల్సు ఆఫీసు:

28, స్ట్రాండు రోడ్, కలకత్తా.

మిర్చి పైరు ప్రారంభమగుచున్నది. అంగు కలుగు కీటక, తెగుళ్ల అరిష్టముల అరికట్టు పద్ధతుల తెలుసుకొనుము.

మైకోసేన్ - డి 05' పొడిని (బి. హెచ్. సి - 5%) గాని మైకోసేన్ - డబ్ల్యు - 50 (బి. హెచ్. సి. - 50%) నీళ్ళమందును గాని వాడుము.



మెరపవారు మడులయందు కలుగు మాడు తెగులునకు, తోటలయందు కలుగు పండ్లకుళ్ళు తెగులునకు కెల్టాను కమ్ము బూడిద తెగులునకు 'మైకాప్, డబ్ల్యు - 50' (మైలుతుత్తి సంబంధమున తయారుచేయబడిన దివ్యౌషధము - 50%) నీళ్ళమందును వాడుము.

బూడిద తెగులునకు 'మై కో 999' (హెక్టాక్లోర్ - సంధకము మందును) గూడి వాడవచ్చును.

ఇతర వివరములకు యీ క్రింది చిరునామాకు వ్రాయుము.

MICO

మైసూరు యిన్ సెక్టిసైడ్సు కంపెనీ
పోస్టు పెట్టె, నెంబరు 1885
31-A, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1.

అంధ్రదేశమున జిల్లా ఏజంట్లు, యితర ఏజంటు కేంద్రాలు. గుంటూరు, కృష్ణాజిల్లాల ఏజంట్లు: — కొత్తమంచి వెంకటకుబ్బయ్య చౌదరి, మంగళగిరి. పడమటి గోదావరి జిల్లా:-జయలక్ష్మీ ఫర్టిలైజర్స్, వెంకటరాయపురం, తణుకు; తూర్పు గోదావరిజిల్లా:-సర్వారాయ యేజెన్సీస్, 18/226, మెయిన్‌రోడ్, రాజమండ్రి.



ఇప్పుడు నిర్మించండి! కావలసినంత ఎసిసి సిమెంటు

ఆంధ్ర ప్రదేశ్‌యందలి స్టాకిస్టులవద్ద క్రంటోల్ ధరలకే దొరుకుచున్నది

మీకు కావలసినంత సిమెంటును దిగువ పదహరింపబడిన విజయవాడలోని ఏ. ఏ సి సి స్టాకిస్టుల వద్దనుంచిగాని లేదా ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 88-ఎ. రాష్ట్రపతి రోడ్. సికింద్రాబాద్ నుంచిగాని మీరు తెప్పించుకోవచ్చును.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

విజయవాడలోగల మా రిజిస్టర్డ్ స్టాకిస్టులు

ఆలపాటి రామమూర్తి అండ్ కొ., హార్డ్‌వేర్ మర్చెంట్, విజయవాడ. ఫోన్: 197
బ్రాంచిలు: గవర్నర్ పేట సెంటర్, విజయవాడ. పట్టం బజార్, గుంటూరు. ఫోన్: 350
బ్రాడీపేట, 5 వ. వీధి, 1 వ. క్రాస్ రోడ్, గుంటూరు.
హెడ్ ఆఫీస్: హార్డ్‌వేర్ మర్చెంట్, విజయవాడ.

బి. శేషగిరి రావు, విజయవాడ. ఫోన్: 248
బ్రాంచి: బి. శేషగిరి రావు, గుంటూరు.

పి. ఓబుల రెడ్డి అండ్ కొ., గాంధి నగర్ విజయవాడ 2 ఫోన్: 458

నెక్కంటి వెంకట నారాయణ 24-19-911, గవర్నర్ పేట, విజయవాడ.

కోట పుల్లయ్య అండ్ సన్స్, కెనాల్ రోడ్, విజయవాడ. హెడ్ ఆఫీస్: ఎల్లూరు బజార్, గుంటూరు. ఫోన్: 337

SISTA'S—CM

Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.